3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




అల్లు అర్జున్ బౌన్సర్ అరెస్ట్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 25 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 328/ పేజీలు : 8 / వెల : రూ.5/-





## ఏపీకి కొత్త సీఎస్ ఎవరు?

**అధికార వర్గాల్లో జోరుగా చర్చ**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరనే చర్చ జోరందుకుంది**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరనే చర్చ జోరందుకుంది. ప్రస్తుత సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనుండటంతో.. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరనేది ఆసక్తిగా మారింది. సీనియారిటీ ప్రకారం 8 మంది పేర్లు జాబితాలో ఉన్నప్పటికీ.. సీఎం మదిలో ఎవరున్నారన్నది త్వరలోనే తేలనుంది

## విద్యార్థులకు గుడ్‌న్యూస్..

**నేటి నుంచి స్కూళ్లకు క్రిస్మస్ సెలవులు!**



..2వ పేజీలో

## అమరావతికి రూ.11వేల కోట్ల..

# హడ్కో రుణం..!!

**సీఎండీతో చర్చించిన మంత్రి నారాయణ**


**దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ పర్యటన**

- రాజధాని అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియపై హడ్కో ఛైర్మన్‌తో నారాయణ చర్చ
- రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే హడ్కో అంగీకారం
- రాష్ట్రంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై పృథ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ చర్చ
- ఇప్పటికే గుంటూరు, విశాఖలో 2 ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్ ఆమోదం
- వీటికి అదనంగా రాష్ట్రంలో మరిన్ని ప్లాంట్ల ఏర్పాటుపై జిందాల్‌తో నారాయణ చర్చలు





**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ, జిందాల్ సా ఛైర్మన్ పృథ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ సమావేశమయ్యారు. రాజధాని అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియపై హడ్కో ఛైర్మన్‌తో నారాయణ చర్చించారు. రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే హడ్కో అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై పృథ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ చర్చించారు. ఇప్పటికే గుంటూరు, విశాఖలో 2 ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్ ఆమోదం తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రంలో మరిన్ని ప్లాంట్ల ఏర్పాటుపై జిందాల్‌తో నారాయణ చర్చలు జరిపారు.



## 410 ఉద్యోగులను తొలగించబోతున్నాం

**రామ్ గోపాల్ వర్మకు రూ. కోటి 15 లక్షలు ఇచ్చారు..**

**15 రోజులే గడువు ఇస్తున్నాం: జీవీ రెడ్డి**

ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. సంస్థ ప్రక్షాళనలో భాగంగా 410 ఉద్యోగులను తొలగించబోతున్నామని ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. సంస్థకు నష్టం కలిగించిన వారిని నుంచి డబ్బు రికవరీ చేస్తామని చెప్పారు. అంతేకాకుండా రామ్‌గోపాల్ వర్మ వ్యవహారంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు జీవీ రెడ్డి.. ఈ విషయంలో డబ్బు రికవరీ కోసం నోటీసులు పంపామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. సంస్థ ప్రక్షాళనలో భాగంగా 410 ఉద్యోగులను తొలగించబోతున్నామని ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. సంస్థకు నష్టం కలిగించిన వారిని నుంచి డబ్బు రికవరీ చేస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో ఏపీ ఫైబర్ నెట్‌ను దివాళా తీయించే పరిస్థితికి తీసుకొచ్చారని ఆరోపించారు సంస్థ ఛైర్మన్ జీవీరెడ్డి. 2019-2024 మధ్య అవసరం లేకున్నా 1200 మందిని నియమించుకున్నారని తెలిపారు. వైసీపీ నేతలు చెప్పడంతో అప్పటి ఛైర్మన్ వీరిని రిక్రూట్ చేసుకున్నారని వివరించారు. ఇందులో చాలా మంది నాటి ఎంపీ, ఎమ్మెల్యేల ఇంట్లో పనిచేశారని ఆరోపించారు. సంస్థ ప్రక్షాళనలో భాగంగా 410 ఉద్యోగులను తొలగించబోతున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ లో ఈ నియమకాలు చేపట్టిన వారికి త్వరలోనే లీగల్ నోటీసులు ఇస్తామన్నారు జీవీ రెడ్డి. వారిని నుంచి నష్టపరిహారాన్ని రికవరీ చేయడానికి

..2వ పేజీలో

## అంబేడ్కర్‌ను అవమానించింది...

# కాంగ్రెస్సే..



- రెండు సార్లు ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగు పెట్టకుండా ఆయన్ను మానసిక క్షోభకు గురిచేశారు
- వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్న సమయంలో అంబేడ్కర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించాం
- అంబేడ్కర్, రాజ్యాంగాన్ని గౌరవించింది భాజపా అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి
- రాష్ట్రంలో 25 లక్షలకు పైగా భాజపా సభ్యత్వాలు నమోదవుతున్నాయి
- సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో పూర్తి విచారణ జరగాలి
- అక్కడ మరింత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పురందేశ్వరి అభిప్రాయం

**రాజమహేంద్రవరం:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను తీవ్రంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్సేనని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి విమర్శించారు. రెండు సార్లు ఎన్నికల్లో ఓడించి పార్లమెంట్‌లో అడుగు పెట్టకుండా ఆయన్ను మానసిక క్షోభకు గురిచేశారన్నారు. రాజమహేంద్రవరంలో మీడియాతో పురందేశ్వరి మాట్లాడారు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్న సమయంలో అంబేడ్కర్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించామని గుర్తుచేశారు. అంబేడ్కర్, రాజ్యాంగాన్ని గౌరవించింది భాజపా అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో 25 లక్షలకు పైగా భాజపా సభ్యత్వాలు నమోదవుతున్నాయని చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో పూర్తి విచారణ జరగాల్సి ఉందని.. అక్కడ మరింత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు

## చిక్కడపల్లి పీఎస్‌లో ముగిసిన అల్లు అర్జున్


# విచారణ

**హైదరాబాద్:** సంధ్య థియేటర్ కేసులో సినీనటుడు అల్లు అర్జున్ విచారణ



ముగిసింది. తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి మంగళవారం ఉదయం 11.05 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. వారితో పాటు అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, బన్నీ వాసు ఉన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన.. తదనంతర పరిణామాలపై పోలీసులు అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు ప్రశ్నించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆయన్ను ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఇటీవల 10 నిమిషాల వీడియోను విడుదల చేశారు. దాని ఆధారంగా ప్రశ్నించినట్లు సమాచారం. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌లో ప్రస్తావించిన అంశాలపైనా పోలీసులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. సంధ్య థియేటర్ సీనియర్ మేనేజర్ నాగరాజును పోలీసులు రెండు రోజుల కస్టడీకి తీసుకొని వివరాలు రాబట్టారు. పుష్ప-2 ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహా

..2వ పేజీలో



## అల్పపీడనం ఎఫెక్ట్.. ఏపీపై వరుణుడి దండయాత్ర..

అల్పపీడనం ప్రభావంతో మంగళవారం.. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తులు నిర్వహణ సంస్థ తెలిపింది.

..2వ పేజీలో

# చిక్కడపల్లి పీఎస్‌లో ముగిసిన అల్లు అర్జున్ విచారణ

**(మొదటిపేజి తరువాయి)** ఇతర నటీనటుల రాకకు పోలీసులు అనుమతి తిరస్క రించినట్లు నాగరాజు అంగీకరించారు. అయితే, ఈ విషయాన్ని నాగరాజు చెప్పారా? లేదా? అనే విషయంపై అల్లు అర్జున్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. థియేటర్ యాజమాన్యం నుంచి సమా చారం అందిందా?.. లేదా? అందినప్ప టికీ అల్లు అర్జున్ ప్రీమియర్ షోకు వచ్చారా?అనే అంశంపై ప్రశ్నలు అడిగి నట్లు సమాచారం. విచారణ అనంతరం అల్లు అర్జున్ నేరుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లిపోయారు. ఈ నెల 4న రాత్రి సంధ్య



థియేటర్‌లో పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు అల్లు అర్జున్ వచ్చిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా ఆమె కుమారుడు శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు అనుమతి నిరాకరించినా ర్యాలీ నిర్వహించి ఒకరి మృతికి కారణమయ్యాడనే అభియోగంతో చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయటంతో చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు.

## 410 ఉద్యోగులను....
# తొలగించబోతున్నాం



**(మొదటిపేజి తరువాయి)** వెనకాడబోమని స్పష్టం చేశారు జీవి రెడ్డి.. త్వరలో మరిన్ని రికవరీలు ఉంటాయని తెలిపారు.

**డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మకు నోటీసులు..** రామ్‌గోపాల్ వర్మ వ్యవహారంలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు జీవీ రెడ్డి. రామ్ గోపాల్ వర్మకు రూ. కోటి 15 లక్షలు ఇచ్చారని.. తెలిపారు. చంద్రబాబు, లోకేష్‌కు వ్యతిరేకంగా మరో 15 సినిమాలు ప్లాన్ చేశారని.. ప్రభుత్వం మారడంతో వారి ప్లాన్ వర్కవుట్ కాలేదని తెలిపారు. తీసుకున్న డబ్బును చెల్లించేందుకు వర్మకు 15 రోజుల గడువు ఇచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫైబర్ నెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న క్రమంలో.. రాబోయే రోజుల్లో ఇంకెన్ని సంచలనాలు ఉంటాయో అనే ఆసక్తి నెలకొంది.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్..

### నేటి నుంచి స్కూళ్లకు క్రిస్మస్ సెలవులు!

**అమరావతి :** తెలుగు రాష్ట్రాల్లోని స్కూల్ విద్యార్థులకు నేటి నుంచి క్రిస్మస్ సెలవులు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో క్రిస్మస్ సందర్భంగా సెలవులు



ఇస్తూ ఇప్పటికే రెండు రాష్ట్రాల విద్యాశాఖలు ప్రకటనలు జారీ చేశాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం నుంచే స్కూళ్లకు సెలవు ఇచ్చారు. క్రిస్మస్ ఈవ్ సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఇస్తూ డీఈవోలు ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా స్కూళ్లలో రేపు, ఎల్లుండి పబ్లిక్ హాలిడేలుగా ప్రకటించారు. దీంతో డిసెంబర్ 25, 26 తేదీల్లో పబ్లిక్ హాలీడేస్‌గా ప్రకటించారు. డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ కాగా.. డిసెంబర్ 26న బాక్సింగ్ డే కావడంతో ఈ రెండు రోజులు స్కూళ్లు, కాలేజీలతోపాటు బ్యాంకులు ప్రభుత్వ ఆఫీసులకు సెలవులు ఇచ్చారు. ఏపీలో రేపు పబ్లిక్ హాలీడే ఉండగా 26న ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం ప్రకటించింది. తిరిగి డిసెంబర్ 27వ తేదీన బడులు, కాలేజీలు పునఃప్రారంభంకానున్నాయి. కిస్మస్ సెలవుల తర్వాత జనవరి నెలలో మళ్లీ వరుసగా సెలవులు వస్తున్నాయి. ఈనెలలో మొత్తం 31రోజులు ఉండగా.. అందులో 9 రోజులు సెలవులు వస్తున్నాయి. పాఠశాలలు, కాలేజీలకు ఈ 9 రోజులు సెలవులు ఉండనున్నాయి. జనవరి 2025లో కేవలం 22 రోజులు మాత్రమే పాఠశాలలు, కాలేజీలు తెరచి ఉంటాయి. జనవరి 5, 12, 19, 26 తేదీల్లో ఆదివారం సెలవులు ఉన్నాయి. ఇక జనవరి నెల సంక్రాంతి పండగ సందర్భంగా సంక్రాంతి సెలవులు కూడా రానున్నాయి. ఆదివారం (జనవరి 12) నుంచి కనుమ వరకు స్కూళ్లకు సెలవులు రానున్నాయి.

## రైతులకు ఇచ్చిన అన్ని హామీలను...
# కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది

**సాగు చేసే వాడికే సాయం అందాలి. అసలైన రైతుకే ఆర్థిక భరోసా కల్పించాలంటోంది కాంగ్రెస్ సర్కార్. సంక్రాంతి కానుకగా రైతులకు రొక్కం అందిస్తామని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటించింది. రైతుభరోసా పథకానికి సంబంధించిన విధివిధానాల ఖరారుతో పాటు నిధుల సమీకరణపై దృష్టి సారించింది ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు.**

రైతులకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాళ్లు, రప్పలు ఉన్న భూములకు కూడా రైతు భరోసా ఇచ్చిందని, సీఎం రేవంత్ సర్కార్ అసలైన రైతులకు సాయం అందిం చడమే లక్ష్యంగా పెట్టుకుం దని తుమ్మల వెల్లడించారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా అర్హులకే అందేలా చూస్తామన్నారు. సోమవా రం (డిసెంబర్ 23) రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల.. ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ



రైతులకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంపై తీవ్రస్థాయి మండిపడ్డారు. సంక్రాంతి కానుకగా రైతులకు రొక్కం అందిస్తామని అసెంబ్లీ వేదికగా రేవంత్ సర్కార్ ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే రైతుభరోసా పథకానికి సంబంధించిన విధివిధానాల ఖరారుతో పాటు నిధుల సమీకరణపై దృష్టి సారించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ పథకం రూపకల్పనపై కసరత్తు జరుగుతోందన్నారు. ఏ విధంగా అమలుచేయాలి.. అర్హులను ఎలా ఎంపిక చేయాలనే దానిపై అన్ని పార్టీల సలహాలు సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. రైతు బంధు మాదిరిగా నిధులు దుర్వినియోగం కాకుండా కీలక మార్పులు చేసి, సాగు చేసే భూమికి మాత్రమే పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. అయితే ప్రతిపక్షాలు రైతులను మాయమాటలు, అసత్య ప్రచారాలతో ఆందోళనకు గురి చేయవద్దన్నారు. అయితే, రైతు భరోసాకు పీఎం కిసాన్ నిబంధనలను వర్తింపజేస్తామన్న వార్తల్లో నిజం లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో 2019–20లో రెండు పంటలకు రైతు బంధు డబ్బులు చెల్లించలేదని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. 2023 యాసంగిలో రూ.7,600 కోట్లు ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు. రైతుబంధు పేరుతో వ్యవసాయ యాంత్రీకరణ, పంటల బీమా, సూక్ష్మసేద్యం వంటి అన్ని పథకాలను అటకెక్కించిందన్నారు. వ్యవసాయ రంగంలో రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర పథకాల వాటా రూ.3,005 కోట్లు రాకుండా చేసిందని ఆరోపించారు. 2018లో ఏకంగా 20 లక్షల మందికి రుణమాఫీ చేయలేదని విమర్శించారు. పంటలకు నష్టపోయిన రైతులకు పరిహారం ఊసే ఎత్తని సర్కార్, కనీసం రైతులను పరామర్శించలేదని మండిపడ్డారు. పరిహారం కోసం అన్నదాతలు హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రేవంత్ రెడ్డి సర్కార్ బడ్జెట్‌లో రైతు సంక్షేమానికి ప్రత్యక్షంగా 35% నిధులు ఖర్చు చేసిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే పంటలకు రెండుసార్లు నష్ట పరిహారం చెల్లించామని తెలిపారు. ఏడాది కాలంలో రూ.695 కోట్లు వెచ్చించి ప్రతి పంటకు మద్దతు ధర కల్పించిందని గుర్తు చేశారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించి, రైతులకు ప్రతి ఎకరాకు అదనంగా రూ.8–12 వేలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకుని రైతులను ఆదుకునేందుకు సరియైన సూచనలు, సలహాలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సూచించారు.

### యముడు ఫాలో అవుతున్నాడంటే.. మీరు తప్పు చేసినట్లే.. జర జాగ్రత్త..

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గట్టిగా మందిలించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు హెల్మెట్ ఉపయోగం, అవసరంపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గుంటూరు జిల్లాలోని పలు చోట్ల డిఎస్పీల ఆధ్వర్యంలో హెల్మెట్లు పెట్టుకొన్న పోలీసులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. అంతేకాకుండా కాలేజ్, రద్దీ కూడళ్లలో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి హెల్మెట్ ధరిస్తే వచ్చే ఉపయోగాల గురించి చెబుతున్నారు. అయితే, వీటన్నింటికి భిన్నంగా గుంటూరులో ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమ పలువురిని ఆకట్టుకుంది. అంతేకాకుండా.. ఎస్పీ నుంచి ప్రసంశలు కూడా అందాయి.. గుంటూరు మార్కెట్ సెంటర్ లో యమధర్మరాజు వేషంలో ఉన్న వ్యక్తితో వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహిచన్షరు.. యమధర్మరాజు రూపంలో ఉన్న వ్యక్తి.. ట్రాఫిక్ కానిస్టేబుళ్లతో పాటే ఉంటూ ఎవరైతే హెల్మెట్ పెట్టుకోకుండా వెలుతున్నారో వారి దగ్గరికి వెళ్లి హెల్మెట్ లేకపోతే యమధర్మరాజు మిమ్మల్ని ఫాలో అవుతున్నట్లే అని చెబుతూ అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిగే, జరుగుతున్న అనర్థాల గురించి వివరిస్తారు. హెల్మెట్ పెట్టుకుంటే తలను ఎలా కాపాడుకోవచ్చో చెబుతారు. యముడు వేషంలో ఉన్న వ్యక్తి ఇవన్నీ వివరిస్తుంటే బైక్ ప్రయాణీకులు ఆసక్తిగా వింటున్నారు. హెల్మెట్ లేని ప్రయాణం అత్యంత ప్రమాదకరమన్న విషయాన్ని బైక్ పై ప్రయాణించే వారికి వివరిస్తున్నారు.

# అల్లు అర్జున్ బౌన్సర్ అరెస్ట్..

### ఆంటోనితో సీన్ రీకన్‌స్ట్రక్షన్..

**సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తొక్కిసలాటకు సంబంధించి అసలు సూత్రధారిగా భావిస్తున్న అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.. అల్లు అర్జున్ బౌన్సర్లకు ఆర్గనైజర్‌గా పనిచేస్తున్న ఆంటోనిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.**

సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తొక్కిసలాటకు సంబంధించి అసలు సూత్రధారిగా భావిస్తున్న అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.. అల్లు అర్జున్ బౌన్సర్లకు ఆర్గనైజర్‌గా పనిచే స్తున్న ఆంటోనిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. డిసెంబర్ 4న పుష్ప2 ప్రిమియర్ షో



సందర్భంగా సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటకు ప్రధాన కారకుడిగా ఆంటోని అని.. పేర్కొంటున్నారు పోలీసులు.. ఈ క్రమంలోనే.. అల్లు అర్జున్ బౌన్సర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.. విచారణ అనంతరం అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనిని సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం సంధ్య థియేటర్‌కి తీసుకెళ్లనున్నారు చిక్కడపల్లి పోలీసులు. అసలు సంధ్య థియేటర్‌లో ఆ రోజు ఏం జరిగింది? అల్లు అర్జున్ ఫ్యామిలీతో ఎక్కడ కూర్చున్నారు..? తొక్కిసలాట ఎక్కడ జరిగింది..? కారణాలు ఏంటి..? ఆ సమయంలో బౌన్సర్లు ఏం చేశారు.. రేవతి మరణానికి కారణం ఏంటి..? అనే విషయాలపై సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయనున్నారు.. పోలీసులు.. ఇప్పటికే కొందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆంటోనీతో సహా వారితో కలిసి విచారణ నిర్వహించనున్నారు. కాగా.. సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు 18 మందిపై కేసు నమోదు చేశారు.. ఇప్పటికే.. ఈ కేసులో అల్లు అర్జున్ విచారణ పూర్తయింది.. సుమారు మూడున్నర గంటల పాటు విచారణ కొనసాగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు అల్లు అర్జున్ సమాధానం ఇచ్చినట్టు తెలుస్తోంది. అవసరమైతే మరోసారి విచారణకు రావాలని పోలీసులు చెప్పగా.. తాను పోలీస్ విచారణకు సహకరిస్తానని బన్నీ తెలిపారు.

**అసలేం జరిగిందంటే..** డిసెంబర్ 4న అల్లు అర్జున్ పుష్ప2 ప్రిమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌కి వెళ్లినప్పుడు అక్కడ తోపులాట జరిగింది.. లోయర్ బాల్కనీలో గేట్ తీసినప్పుడు అక్కడ జరిగిన తోపులాటలో రేవతి చనిపోయింది. ఆతర్వాత అమెను అక్కడి నుంచి థియేటర్ బయటకు తీసుకొచ్చారు. రేవతితోపాటు ఆమె కొడుకు శ్రీతేజ కూడా అప్పుడు ఆపస్మారక స్థితిలో ఉన్నారు. ఈ తొక్కిసలాట విషాదంలో రేవతి చనిపోగా.. శ్రీతేజ ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు..

## సంధ్య థియేటర్ కేసులో మరో
# కీలక పరిణామం..

### దానిపైనే పోలీసుల ఫోకస్..!

**సినీ నటులు అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన చిక్కడపల్లి పోలీసులు, స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. హైకోర్టు ఆదేశాలతోనే ఇవాళ అల్లు అర్జున్ విచారణ కొనసాగుతోంది. థియేటర్‌లో తొక్కిసలాట ఘటనతోపాటు అతర్వాత జరిగిన పరిణామాలపై సైతం పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం.**



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. అల్లు అర్జున్‌కు పోలీసులు స్టేషన్‌కు పిలిచి విచారణ చేపట్టారు. అల్లు అర్జున్ బెయిల్ రద్దు విషయాన్ని పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈసారి హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ యాక్టివిటీ ఉందంటూ పోలీస్ శాఖ భావిస్తోంది. అందుకే సీసీటీవీ ఫుటేజీ, ఘటనజరిగిన రోజు దొరికిన వీడియో ఫుటేజ్ ఆధారంగా పక్కా ఆధారాలు సేకరిస్తోందట విచారణ బృందం. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్‌కు మరోసారి పోలీసులు విచారణ జరపడం ఆసక్తికరంగా మారింది. ఈనెల 4న రాత్రి 9.30 ప్రాంతంలో సంధ్య థియేటర్ ప్రాంగణంలో తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ కన్నుమూసింది. ఆమె కొడుకు శ్రీతేజ్ పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. అయితే ఈ కేసుకు సంబంధించి ఇటీవల పోలీసులు ప్రెస్‌మీట్ నిర్వహించి పలు వీడియోలు బయటపెట్టారు. అయితే అంతకుముందు రోజు అల్లు అర్జున్ కూడా ప్రెస్‌మీట్ నిర్వహించి తాను చెప్పాలనుకున్నది చెప్పేశాడు. ఘటన జరిగినట్లు తర్వాతి రోజు తెలిసిందని.. ఆ వార్త విని కుంగిపోయానన్నాడు అల్లు అర్జున్. అయితే.. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు సీరియస్ యాక్షన్‌కు దిగుతున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ఏకంగా అల్లు అర్జున్‌ను మరోసారి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. అయితే, ఏయే అంశాలపై స్టేట్‌మెంట్ రికార్డు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఆల్రెడీ మధ్యంతర బెయిల్‌పై ఉండటంతో జనవరి 21 వరకైతే అరెస్ట్ ఛాన్స్ లేదు. కానీ, బెయిల్ రద్దుపై ఫోకస్ పెట్టారు పోలీసులు. ప్రత్యేకించి బెయిల్ రూల్స్‌కు విరుద్ధంగా అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టారనేది పోలీసుల వాదన. అంతేకాదు, సంధ్య థియేటర్‌కి వెళ్లొద్దని చెప్పినా వెళ్లారని ఆధారాలను వీడియోలను బయటపెట్టారు. ఇక ప్రెస్‌మీట్‌లో అల్లు అర్జున్ చెప్పిన అంశాల ప్రాతిపదికగా ప్రశ్నలు సిద్ధం చేశారట. పోలీసుల వీడియో ఆధారంగానే అల్లు అర్జున్‌పై ప్రశ్నలు సంధించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఔట్‌పుట్ ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

### ప్రియుడే కావాలన్న భార్య.. వారించినా వినకపోకపోవడంతో భర్త ఏం చేశాడంటే..?


చిత్తూరు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెనుమూరు మండలంలో భార్య మరో వ్యక్తిపై మనసు పారేసుకోవడం భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య మరో వ్యక్తితో తరచూ ఫోన్ లో మాట్లాడుతూ దొరికిపోవడంతో ఇద్దరి మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే భార్యపై అనుమానంతో నిలదీశాడు. చివరికి అవమాన భారంతో కుంగిపోయిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. పెనుమూరు మండలం గుంటుపల్లి లో జరిగిన ఈ ఘటన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. గుంటుపల్లికి చెందిన 38 ఏళ్ల మోహనాచారి తన భార్యను సురేంద్ర అనే సచివాలయ ఉద్యోగి ట్రాప్ చేశాడని సెల్ఫీ వీడియోతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత కొన్ని రోజులుగా జరుగుతున్న భార్య ప్రేమాయణంపై మోహనాచారి నిలదీశాడు. దీంతో కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా మరోసారి భార్యాభర్తలు గొడవ పడ్డారు. దీంతో ప్రియుడు సురేంద్రనే కావాలని తెగేసి చెప్పింది భార్య. ఇది జీర్ణించుకోలేక పోయిన మోహనా చారి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామం సమీపంలో ఉన్న క్వారీలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తలకు తగిలిన తీవ్ర గాయంతో అపస్మారక స్థితిలో ఉన్న మోహనాచారిని చికిత్స కోసం స్థానికులు తిరుపతి రుయా ఆసుపత్రి తరలించారు. తిరుపతిలో చికిత్స పొందుతూ మోహనచారి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

# అల్పపీడనం ఎఫెక్ట్..

### ఏపీపై వరుణుడి దండయాత్ర..

**అల్పపీడనం ప్రభావంతో మంగళవారం.. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తులు నిర్వహణ సంస్థ తెలిపింది.**

సోమవారం నాటి బాగా గుర్తించబడిన అల్పపీడనం దక్షిణ ఆంధ్రప్రదేశ్–ఉత్తర తమిళనాడు తీరాలకు ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో మంగళవారం ఉదయం 0830 గంటలకు అదే ప్రాంతంలో కొనసాగింది. అయితే, అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 4.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి, నైరుతి దిశగా ఎత్తుకు వెళ్ళేకొలది వంగి ఉంది. ఇది రాబోయే 24 గంటల్లో పశ్చిమ-నైరుతి వైపు కదులుతూ క్రమంగా బలహీనపడి అదే ప్రాంతంలో అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశం ఉంది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు



**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :-**

**మంగళవారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**బుధవారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**గురువారం :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :-** మంగళవారం, బుధవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**గురువారం –** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ–** మంగళవారం, బుధవారం:– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. గురువారం బీ– తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

### విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం

# నోటిఫికేషన్ ఇవ్వాలి

ఆలూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్ : ఆలూరు సబ్ డివిజన్ పరిధిలోని హొళగుంద మండలం కోగిలతోట విద్యుత్ సబ్ స్టేషన్ లో ఖాళీగా ఉన్న ఆపరేటర్ పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కేపీ నారాయణస్వామి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పి హనుమంతు అన్నారు మంగళవారం ఆలూరు సర్కిల్ పరిధిలోని ఏఈ గుర్రప్ప కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఆలూరు సబ్ డివిజన్ పరిధిలో గత అనేక



సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న పోస్టులను నోటిఫికేషన్ ద్వారా కాకుండా డబ్బులు దండుకుని అక్రమ నియామకాలు ద్వారా నియమిస్తున్నారని వారన్నారు ఈ మధ్యకాలంలో కోగిలతోట సబ్ స్టేషన్ నందు ఆపరేటర్ పోస్టులను నియమించిన తొమ్మిది నెలల తర్వాత నకలీ సర్టిఫికెట్లు ఉన్నాయని విచారణలు తేలడంతో వారిని తొలగించడం జరిగిందని వారున్నారు ఈ తతంగం అంతా విద్యుత్ జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా నోటిఫికేషన్ ఇవ్వకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకుండా నియమించడం వల్లే ఇలా జరిగిందని భవిష్యత్తులో అయినా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం నోటిఫికేషన్ విడుదల చేసి అవినీతికి తావు లేకుండా నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు లేకపోతే సిపిఎం ,సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐటియు మండల కార్యదర్శి శాకీర్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 27 నుండి మూడు రోజుల పాటు

## కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు

**అధికారులు సమన్వయంతో పటిష్ట యేర్పాట్లు చేయండి**

**కూచిపూడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేలా కార్యక్రమాలు నిర్వహించండి..జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం డిసెంబర్ 24 సూర్య న్యూస్ : ప్రసిద్ధి నాట్య క్షేత్రమైన కూచిపూడిలో నిర్వహించనున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలను శాఖల సమన్వయంతో



విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులు పాటు కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడి లో నిర్వహించనున్న కూచిపూడి పతాక స్వర్ణోత్సవాలు కు చేయవలసిన ఏర్పాట్లపై మంగళవారం కూచిపూడిలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలనునిర్వహిస్తున్నామన్నారు.కూచిపూడి నాట్య క్షేత్రమైన కూచిపూడిలో ఈ నెల 27 న ప్రారంభోత్సవంతో 29 వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున అధికారులు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయాలన్నారు. కార్యక్రమాలు సందర్భంగా ప్రదర్శనలు ఇచ్చేందుకు దేశ విదేశాల నుంచి ముఖ్యంగా రష్యా, కెనడా, అమెరికా, జపాన్, జర్మనీ నుండి కళాకారులు తరలి రానున్నార న్నారు. 29వ తేదీ ఆదివారం రెండు వేలకు పైగా కళాకారులతో మహా బృంద నృత్యం ఉంటుందన్నారు.కూచిపూడి పతాక స్వర్ణోత్సవాల ద్వారా కూచిపూడి సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సంకల్పంతో నిర్వహించే ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడికి గుర్తింపు తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ ( ఎన్సీఈఆర్టీ) సీఈవో డా. తాడేపల్లి , జిల్లా పర్యాటకశాఖ అధికారి రామ లక్ష్మణ్, కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఉత్సవ కమిటీ కన్వీనర్, ప్రవాస భారతీయుడు డా.వేదాంతం వెంకటనాగచలపతిరావు, కూచిపూడి కళాపీఠం వైస్ ప్రిన్సిపల్ డా. చింతా రవిబాలకృష్ణ ఉన్నారు.

### పెంచిన కరెంటు చార్జీలపై...

## సిపిఎం ప్రజా బ్యాలెట్

జగ్గయ్యపేట డిసెంబర్24 సూర్యన్యూస్ కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్మార్ట్ మీటర్ల




రద్దు చేయాలని, ప్రజలపై విద్యుత్ భారాలను ఉపసంహరించాలని కోరుతూ ప్రజా బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాము కరెంటు చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి ప్రజలపై ట్రూ అప్ చార్జీల పేరుతో భారం మోపిందన్నారు. ప్రజలపై పెరిగిన కరెంటు బిల్లులతో కూటమి ప్రభుత్వం బాదుడు ప్రారంభించిందన్నారు. బిల్లులలో మూడు సర్దు "పోట్లు" వచ్చేనెల మరో సర్దు "పోటు" ఆదాని, కార్పొరేట్లకు వరాలు కురిపిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. కరెంటు బిల్లులలో దాగిన పాలకుల దోపిడీని వ్యతిరేకించాలని, విద్యుత్ భారాలపై ప్రజలు గళం విప్పి పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట రవికుమార్, దాసరి నాగేశ్వరరావు, వివి రాంప్రసాద్, జె వెంకటరావు, దంతాల నరేంద్ర, దీప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం...

# పోరాటాలకు సిద్ధం కండి:కె పి.నారాయణ స్వామి

ఆలూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్ : ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి హనుమంతు సిఐటియు జిల్లా నాయకులు కే పి నారాయణస్వామి అన్నారు మంగళవారం స్థానిక జ్యోతిబసు భవనంలో ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం విట్టల్ అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని వారు విమర్శించారు కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను హరించి వేస్తున్నారని ఆటో కార్మికులపై మరింత భారం పడే విధంగా చట్టాలను మరింత తీవ్రతరం చేశారని యూనిఫామ్, లైసెన్సులు, పొల్యూషన్ ,రిజిస్ట్రేషన్ చార్జీలు పేరుతో ఆటో కార్మికులపై మరింత భారం పడే విధంగా ఉందని వారన్నారు, నిరుద్యోగం పెరగడంతో ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు తెచ్చుకుని జీవనం చేస్తున్నారని అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు కూడా ప్రభుత్వం బస్సులు నడపకపోయినా పరోక్షంగా ప్రజలను గమ్యస్థానాలకు



చేర్చడంలో ఆటో కార్మికుల పాత్ర ఉందని వారన్నారు, అదేవిధంగా ఫైనాన్స్ ఏజెన్సీ లతో ,ఆర్టీవో, పోలీసుల వేధింపులతో దిన దిన గండంగా ఆటో కార్మికులు జీవనం గడుపుతున్నారని వారు ఉన్నారు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆటో కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది ఉపాధి లేక నిరాశ్రయులవుతారని వారన్నారు ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికులకు బ్యాంకులలో బీసీ ,ఎస్సీ ,మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అనంతరం ఆలూరు మండలం అప్పి ఆటో టాటా మ్యాజిక్ వర్కర్స్%ఉ% డ్రైవర్స్ యూనియన్ ఆలూరు మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ,అప్పి ఆటో టాటా మ్యాజిక్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ మండల కార్యదర్శి గా హత్తిబెళగల్ శీను ,మండల అధ్యక్షునిగా బాలప్ప ట్రెజరర్ గా సద్దాం హుస్సేన్ రామదుర్గం ఈరన్న ఉపాధ్యక్షులుగా శివప్ప ,సూరి సహాయ కార్యదర్శి నాగరాజు ,ఉమేష్, సుంకన్న కమిటీ సభ్యులుగా హుసేని ,శివ , మల్లీ శేఖర్ గాది లింగ కృష్ణ నాగేంద్ర కాశీం నరసింహులు రవి 50 మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు .అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని ఆటో కార్మికులందరూ ఘనంగా సన్మానించారు.

### రాంప్రసాద్ రెడ్డి మృతికి కారణమైన కెవి సుబ్బారెడ్డి కళాశాలపై

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి- భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య**

దేవనకొండ డిసెంబర్ 24సూర్య న్యూస్ : కర్నూల్ కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఏఐ చదువుతున్న రామ్ ప్రసాద్ పెద్దటేకూరు దగ్గర





బావిలో నిన్న శవమై తేలాడు. హాస్టల్లో ఉండాల్సిన రాంప్రసాద్ రెడ్డి బావికి ఎలా వెళ్లాడు, ఈత కూడా రాని రాంప్రసాద్ రెడ్డి మిత్రులతో కలిసి ఈత కెళ్ళి చనిపోయినట్లు వారి మిత్రుల ద్వారా కుటుంబ సభ్యులకు కాకుండా బంధువులకు సమాచారం ఇచ్చారు. చనిపోయిన కనీసం తల్లిదండ్రులకు కూడా సమాచారం అందించకుండా కళాశాల యాజమాన్యం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని భారత ప్రజాతంత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల మార్చురి ముందు ఆందోళనకు దిగారు. దేవనకొండ మండలంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే.శ్రీనివాసులు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలని కళాశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే ఒక కొడుకు నలుగురు కూతుర్లు ఉన్న తండ్రి మంచి ఉన్నత విద్యావంతుడై కుటుంబాన్ని అక్కను పోసిస్తాడని చెప్పేసి భావిస్తే కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా శవంగా ఇంటికి పంపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ నుండి బయటికి వెళ్లాలంటే అవుట్ పాస్ ఉండాలి తల్లిదండ్రుల పరిమిషన్ ఉండాలి అనే కళాశాల యజమాన్యం ఇప్పుడెందుకు ఆ పాసులను ఇప్పుడు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. వెంటనే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కళాశాల యాజమాన్యంపై మరో ఇలాంటి ఘటన జరగకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబం విద్యార్థులతో కలిసి ఆందోళనకు దిగువాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులురవి,శివ,మహేష్,గిరిబాబు,హరికృష్ణ,సూరి తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 1వ తేదీన స్వామివార్ల స్పర్శదర్శనం మరియు

## ఆర్జిత అభిషేకాలు నిలుపుదల

శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 24 సూర్య న్యూస్ జనవరి 1వ తేదీ ఐచ్ఛిక సెలవురోజు కారణంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.ఈ కారణంగా జనవరి 1న శ్రీ స్వామివార్ల



స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. ఆ రోజున భక్తులందరికీ కూడా కేవలం శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదేవిధంగా ఆ రోజున ( 01.01. 2025) శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకాలు, ఆర్జిత సామూహిక అభిషేకాలు కూడా నిలుపుదల చేయబడ్డాయి. అలాగే ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ప్రదోషకాలసేవలు కూడా ఆ రోజున నిలుపుదల చేయడం జరిగింది.సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మరియు భక్తులందరికీ కూడా త్వరితగతిన శ్రీస్వామివార్ల దర్శనం కల్పించేందుకు వీలుగా గతంలో వలనే ప్రస్తుతం కూడా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాగా క్యూకాంప్లెక్సులో వేచివున్న భక్తులకు సమయానుసారంగా మంచినీరు, అల్పాహారం అందజేయబడుతుంటాయి. అదేవిధంగా ఉదయం గం.10.30ల నుంచి అన్నప్రసాద భవనంలో అన్నప్రసాదవితరణ చేయబడుతుంది.దర్శనాలు ప్రారంభమైనప్పటి నుంచి భక్తులకు లడ్డు ప్రసాద విక్రయకేంద్రాలలో లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచబడుతాయి.

### వినియోగదారుల హక్కులు, చట్టాలపై

## అవగాహన అవసరం

**జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ**

మచిలీపట్నం డిసెంబర్ 24సూర్య న్యూస్ : ప్రతీ పౌరుడు వినియోగదారుడే నని, వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విని యోగదారుల అవగాహన కార్యక్రమా నికి జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విని యోగదారుల చట్టాలపై ప్రజల్లో అవగా హన పెంచాల్సిన అవసరం అధికారు లపై ఉందన్నారు. ప్రతీ పౌరుడు చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.





విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే దిశగా వినియోగదారుల అవగాహన సదస్సులు నిర్వహించి వినియోగ దారుల హక్కులను తెలియజేస్తున్నట్లు చెప్పారు.పాలథిన్ కవర్లు,ప్లాస్టిక్ బాక్స్ ల్లోని తినుబండారాలు, రోడ్లపై బండ్ల వద్ద తయారయ్యే కలుషిత ఆహార పదార్థాలతో కేన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉందని జాయింట్ కలెక్టర్ గుర్తుచేశారు. ఇటీవల సైబర్ క్రైం నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ – కామర్స్ మోసాలకు గురికాకుండా వినియోగదారులు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కళాశాల, పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలకు జాయింట్ కలెక్టర్ నగదుతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగించే గోడపత్రాలను, మేలుకొలుపు పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుత వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లను తిలకించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ టి. రాజేంద్రప్రసాద్, ఇది సేఫ్టీ ఆఫీసర్ గోపాలకృష్ణ, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రతినిధి వేము కోటేశ్వరరావు, వినియోగదారులు, విద్యార్థులు, వాలంటరీ ఆర్గనైజేషన్ల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రిస్మస్ శుభాకాంక్షలు

**తెలిపిన ఏ.జీ.ఎం. రమేష్ కుమార్**

కర్నూలు డిసెంబర్ 24సూర్య న్యూస్ నగరంలోని గాయత్రి ఎస్టేట్ నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ఏ.జీ.ఎం. రమేష్ కుమార్ విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు



మాట్లాడుతూ లోక రక్షకుడు అయినటువంటి ఏసుక్రీస్తు మనల్ని రక్షించుటకు వచ్చి ఉన్నాడని ప్రతి ఒక్కరూ జరుపుకునే లాగా ఈ పండుగను ప్రభువైన యేసుక్రీస్తు మనలను పరిశు ద్ధులగా చేయుటకు మన కోసం జన్మించినాడని పిల్లలకు పండుగ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇ.నిజేంద్ర గౌడ్, స్కూల్ డీన్ శివయ్య, ఇ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ శిరీష, ఈ కిడ్స్ ప్రిన్సిపాల్ స్వాతి , ఏ.ఓ. హుసేన్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ పోరాట యోధులు పెరియార్

కర్నూలు డిసెంబర్ 24సూర్య న్యూస్ : ఆత్మగౌరవ పోరాట యోధులు పెరియార్ రామస్వామి అని పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు నందలి స్థానిక బి క్యాంపులో గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పెరియార్ రామస్వామి చిత్రపటానికి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ లు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ పెరియార్ నాస్తికవాది మరియు సంఘసంస్కర్త అని, తమిళనాడులోని ఆత్మగౌరవ ఉద్యమం, ద్రవిడ ఉద్యమములకు ఉద్యమ నిర్మాత అని వారు తెలిపారు. దక్షిణ భారతీయులను రాక్షసులుగా వానరులుగా చిత్రీకరించిన రామాయణాన్ని,రాముడ్ని పెరియార్ తీవ్రంగా విమర్శించారని వారు చెప్పారు. హిందూమతాన్ని అందులోని కుల వ్యవస్థను పెరియార్ అన్యాయంగా కున్నారని, మరీ ముఖ్యంగా బ్రాహ్మణ వర్గాన్ని తీవ్రంగా ద్వేషించారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి దేశ స్వాతంత్రం కోసం పోరాడారని, ఆ తర్వాత కాలంలో పెరియార్ అతని అనుచరులు దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వం కొరకు ఎక్కువగా పోరాడారు.



అన్ని కులాల వారికి సమానంగా దేవాలయ ప్రవేశ అర్హత కల్పించేందుకు పెరియార్ పోరాడారని వారు తెలిపారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి బయటకి వచ్చి జస్టిస్ పార్టీ పెట్టి తన పార్టీ తరుపున హిందూ వ్యతిరేక ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి చివరకి హిందీ బోధనను విరమింప చేశాడని, తదనంతరం పార్లమెంటరీ రాజకీయాల మీద విశ్వాసం కోల్పోయి జస్టిస్ పార్టీని "ద్రవిడ కజగం" అనే సామాజికోద్యమ సంస్థగా పెరియార్ మార్చారని వారు అన్నారు. ద్రవిడ కజగం నుండే ద్రవిడ మున్నేత్ర కజగం (%ఉ.మీ.క%) పార్టీ పుట్టడం దాని నుండి అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేత్ర కజగం పార్టీ పుట్టడం జరిగిందని ఆ రెండు పార్టీలే ఆనాటి నుండి ఈనాటి వరకు తమిళనాడు రాజకీయాలను శాసిస్తున్నాయని వారు తెలిపారు. సాంఘిక సామాజిక సమానత్వం కోసం మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా మరియు ఆత్మగౌరవం కోసం అలుపెరుగని పోరాటం చేసిన పెరియార్ రామస్వామి 1973 వ సంవత్సరం డిసెంబరు 24 న మరణించారని, పెరియార్ ఆశయాలను ముందు తీసుకెళ్ల గలిగినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారము అవుతామని వారు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు హుసేన్ బీ, లక్ష్మేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## హస్తకళల ప్రదర్శన మరియు

# అమ్మకం ప్రారంభం

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 24సూర్య న్యూస్** కాకినాడ, నాగమలితోట జంక్షన్ జేఎన్టీయూ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలము నందు క్రిస్టమస్ మరియు సంక్రాంతి సందర్భంగా 50,000 వెరైటిస్ హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్ 2024" పేరుతో నిర్వహించబడుతుంది. ఈ హసకళల ప్రదర్శన మరియు అమ్మకాలు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం



వెంకటేశ్వరరావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హస్తకళలు, చేనేత వస్తువులు రఉత్పత్తి ధరలకు విక్రయిస్తుండడంతో వినియోగదారులకు సరసమైన ధరలకు లభించే అవకాశం ఉన్నదన్నారు. వృత్తి కళాకారులకు ముఖ్యంగా చేనేత హస్తకళ ఉత్పత్తిదారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదన్నారు. క్రాఫ్ట్ బజార్ హ్యాండ్లూమ్ హ్యాండిక్రాఫ్ట్స్- 2024" పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులను ఒకచోటకు తెచ్చి ప్రదర్శిస్తుండడం, విక్రయిస్తుండడం కాకినాడ మరియు కాకినాడ టౌన్ చుట్టుప్రక్కల ప్రజలు ఈ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రాఫ్ట్ బజార్ అధ్యక్షులు ధనుంజయ రాజు మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో హైదరాబాదు మంచి ముత్యాలు, కళంకారీ, పెయింట్స్, మార్బుల్ బొమ్మలు, సారంగపూర్ ఉడ్ కార్వింగ్, బ్లాక్ మెటల్, అగరబత్తులు, ఏటికొప్పాక బొమ్మలు, బిట్స్ జ్యువలరీ, కార్పెట్స్, రాజస్థాన్ బెడీట్స్, బెంగాల్ కాటన్ శారీస్, కాటన్ డ్రెస్ మెటీరియల్స్, మైసూర్ రోజ్డ్, టెరాకోట్, డోర్ కర్టెన్స్, దివాన్ సెట్స్, టాప్స్, కళంకారీ డ్రెస్ మెటీరియల్స్, నైటీస్, బ్యాగులు, పటియాలా సూట్స్, ఒరిస్సా ఆప్లిక్ వర్క్స్, స్టోన్ ఫోటోస్, మధుబాని పెయింటింగ్స్, బాంబూ వర్క్స్, వైట్ మెటల్, మెడిటేష్ ఫోటోస్, ఇంకా ఎన్నెన్నో రకరకాల వస్తువులు ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనను తిలకించి చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించాలను వారు కోరారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో...

# జాతీయ దంతవైద్యుల దినోత్సవం

**డాక్టర్ అడ్డాల సేవలు యువతకు ఆదర్శనీయం - అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 24సూర్య న్యూస్** లక్ష్మీ నారాయణ నగర్ కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ దంతవైద్యుల దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆధునిక దంతవైద్య పితామహులు పద్మభూషణ్ డాక్టర్. ఆర్.అహ్మద్ జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ దంత




వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో దంత వైద్యుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ గారు సేవలు యువతకు ఆదర్శమని అన్నారు. డాక్టర్ అడ్డాల గత 26 సంవత్సరాలుగా కాకినాడ మరియు పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. దంతవైద్యుడు, విద్యావేత్త మరియు తరువాత పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో మంత్రి, భారతదేశం యొక్క మొదటి దంత కళాశాల స్థాపించిన డాక్టర్. ఆర్. అహ్మద్, డెంటల్ కాలేజ్ , హాస్పిటల్‌ను స్థాపించారని అన్నారు. భారతదేశంలో ఆధునిక దంతవైద్యం యొక్క పితామహుడిగా స్మరించుకుంటూ 2016లో, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అతని గౌరవార్థం డిసెంబర్ 24ని జాతీయ దంతవైద్యుల దినోత్సవంగా ప్రకటించింది అని డా అడ్డాల తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వార్షికోత్సవం

# విజయవంతం చేద్దాం

**సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన**

**జగ్గయ్యపేట డిసెంబర్24 సూర్యన్యూస్** భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా శత వార్షికోత్సవం జరుపుకుంటుందని జగ్గయ్యపేట సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



దేశంలో కార్మిక,కర్షక,రైతాంగాల పోరాటాలపై భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ) అహర్నిశలు దేశ వ్యాప్తంగా కృషి చేస్తూనే ఉందని వారు అన్నారు.అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి సిపిఐ పార్టీ శాసనసభ్యులుగా కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శాసనసభ లో ప్రధాన పాత్ర పోషించారని,జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి లో ప్రత్యేక కృషి,రైతాంగం సాగునీరు కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ కార్యాలయాలను మరియు పలు ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి జగ్గయ్యపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని వారు తెలియజేశారు.ఇంత చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాలలో ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ ప్రజల హక్కులను కాపాడుతూ చరిత్ర ను సృష్టించింది.ప్రజా పోరాటాలలో ఎన్నో అనుభవాలను గడించిన సిపిఐ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఈ నెల 26న జగ్గయ్యపేట పట్టణం డిపో వద్ద గల పిల్లలమర్రి వెంకటేశ్వర్లు భవన్ లో శతవార్షికోత్సవం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం,పట్టణంలో గల పార్టీ సభ్యులు, సానుభూతిపరులు,పార్టీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములు అన్ని వైసీపీ నాయకుల అనుచరులు కే..!

**రీ సర్వే రికార్డుల్లో సాగుదారుని పేరుకు బదులు వైసీపీ నాయకుల అనుచరుల పేర్లు..!**

**అధికారులు రికార్డులను గోప్యంగా ఉంచి రెవెన్యూ సదస్సులు నామా మాత్రం గా జరుపుతున్నారు..!**

**ఎస్సీ,ఎస్టీ భూములన్నీ వైసిపి నాయకులకే ...ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి న్యాయం చేయాలని ఎస్సీ ఎస్టీలు వేడుకోలు**

**కొడవలూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గం లోని ప్రభుత్వ భూములన్నీ వైసీపీ నాయకుల అనుచరులకే రిసర్వే లో అధికారులు ప్రభుత్వ భూములను కట్ట పెట్టినట్లు గుసగుసలు . రీసర్వేలో రెవెన్యూ రికార్డులను విఆర్వోలు సర్వేయర్ అసిస్టెంట్లు రికార్డులను తారుమారు చేసి వాటిని గోప్యంగా ఉంచి అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహించడంతో ప్రజలు రైతులు అయోమయంలో పడ్డారు. సర్వే నెంబర్లకు బదులు ఎల్పీ నెంబర్లు ఇచ్చి రికార్డులను తారు మార్చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది. రెవెన్యూ సదస్సులు నామాత్రంగా నిర్వహించడంతో ప్రజలు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం మై ఉన్నారు. వైసిపి నుండి టీడీపీలోకి వచ్చిన నాయకులు అధికారులు ఇదే అదునుగా తమ పని గోప్యముగా చేసుకుంటున్నట్లు బోగట్ట. విడవలూరులో ప్రసన్న ముఖ్య అనుచరుడు, టిడిపిలో ఒక నాయకుడు, సిపిఎం నాయకుడు ముగ్గురు కలిసి ఎస్సీ ఎస్టీ భూములను తనకు అనుకూలమైన బినామీ పేర్లు తో రీ సర్వే రికార్డులో పట్టాదారునుగా అడంగల్ వన్ బి రికార్డుల్లో ఎక్కించుకుని ఎస్సీ ఎస్టీలకు చెందిన సీ జె ఎఫ్ ఎస్, అసైన్మెంట్, ఎల్ పి ఎస్ భూములను అన్యాక్రాంతం చేసినట్లు అధికార సమాచారం. విడవలూరు సర్వేనెంబర్ 1100 నుండి 1500 వరకు ఎస్సీ ఎస్టీలకు చెందిన ప్రభుత్వ, అసైన్మెంట్, సీ జె ఎఫ్ ఎస్, యల్ పి ఎస్ భూములు దాదాపు 1300 ఎకరాలు ఉన్నాయి. ఇందిరమ్మ పాలనలో ఈ భూములను ఎస్సీ ఎస్టీ బీసీలకు పంపిణీ చేస్తే విడవలూరుకు చెందిన ఓ జమిందారు వాళ్లకు చెందకుండా ఆయనే అనుభవిస్తూ చివరికి గతించినాడు. దీంతో ఈ భూములన్ని అన్యాక్రాంతం అయినాయి. 2004 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో




ఎస్సీ ఎస్టీలకు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టినారు. అప్పటి ఎమ్మార్వో ఏలూరు శ్రీనివాసులు ఈ భూమిని అనుభవిస్తున్న భూస్వాములకు నోటీసులు జారీ చేసి ఈ భూములను తీసుకోవడం జరిగింది. ఈ భూములను ఎస్సీ ఎస్టీలకు పంచేందుకు 2004లో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఒక్కొక్కరికి ఒక్కొక్క ఎకరాలు చొప్పున భూ పంపిణీ కార్యక్రమంలో ఇచ్చేందుకు అధికారులు రికార్డులు సిద్ధం చేశారు. ఎందుకో ఈ భూ పంపిణీ జరగలేదు అర్ధాంతరంగా ఆగిపోయింది. లబ్ధిదారుల ఎంపిక రికార్డులను మూలన పడవేసినారు. ఈ భూములను భూస్వాములు దక్కించుకోవాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసినారు. అప్పట్లో మాన్యువల్ రికార్డు ఉండడంతో అది వారికి సాధ్యం కాలేదు అని పెద్దలు చెబుతున్నారు. ఇప్పుడు కంప్యూటర్ అడంగల్ రావడంతో ఒకరు భూమిని ఇంకొకరి పేరుతో ఎక్కించటం సులభతరం. దీంతో రెవెన్యూ సిబ్బంది రైతులను నానా తిప్ప లు పెడుతున్నారు. ఇలాగే ఎస్సీ ఎస్టీలకు చెందిన అసైన్మెంట్ సీజేఎఫ్ ఎస్ ఎల్ పి ఎస్ భూములను అవలీలగా వైసీపీ నాయకులకు వారి అనుచరులకు అధికారులు కట్టబెట్టినట్లు ఎస్సీ ఎస్టీలు చెబుతున్నారు. ఈ భూములలో పట్టాదారులుగా నమోదైన వైసీపీ నాయకులు వారి అనుచరులు పేర్లు తొలగించి అన్యాక్రాంతమైన తమ భూములను తమకు ఇప్పించాలని వారు కోరుతున్నారు. ఎన్నిసార్లు మా బాధలు విన్నవించుకున్న కానీ అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమపై దయచూపి అన్యాక్రాంతమైన తమ భూములను తమకు ఇప్పించాలని ఎస్సీ ఎస్టీ మహిళలు వేడుకుంటున్నారు. రెవెన్యూ కార్యాలయాల్లో జరుగుతున్న పొరపాటులతో ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పొరపాట్లు చేస్తున్న వీఆర్వోలు, ఆర్ ఐ లు,డి టి లు,సర్వేయర్లు పై చర్యలు తీసుకోవాలని, ఈ రెవెన్యూ వ్యవస్థను కలెక్టర్ ఓ ఆనందం ప్రక్షాళన చేయాలని ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు కోరుతున్నారు.

## మాల ధరించిన స్వాములకు అన్నదానం చేసిన

# పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్

**పామిడి డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** మాల ధరించిన స్వాములు అందరూ కులమతాలకు అతీతంగా ఒకే దగ్గరకు చెరుకొని కుల మతాలకు అతీతంగా కొన్ని దీక్షలో అయ్యప్ప మాల ధరించిన వారికి పామిడి పట్టణంలో ఎల్లా నది ఒడ్డున, ఉన్నటు వంటి శిరిడి సాయిబాబా దేవాలయం నందు గార్లదిన్నె



పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ అనంతరం ఈవో చంద్రశేఖర్ మాల ధరించిన బాక్తాదులు మాట్లాడుతూ ఎంతోమంది మాల ధరించిన వారు కఠోర దీక్ష చేస్తున్నందున అతి చిన్న వయసులో భక్తి మార్గంలో నడిచిన వారికి గత జన్మలో చేసుకున్న పుణమన్నారు .ఈ మధ్యకాలంలో స్వార్థం ద్వేషం ప్రతీకారాలు చేసుకున్నటువంటి కాలంలో మనమందరం బతుకుతున్నాం అంటే కేవలం భక్తి మార్గంలో ఉన్నాము కనుక ఈ కార్యక్రమంలో అన్నదాన సేవాసమితి కమిటీ సభ్యులు ఉప్పర రామాంజనేయులు, కత్రిమల సుబ్బుఆచారి, రామకృష్ణ, వడ్డే నవీన్, కడ్డి వెంకట్, విజయ్, గోవర్ధన మాల ధరించిన బాక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో

# విశేష పూజలు



**తొండూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పరిధిలోని తొండూరు మండలంలోని పలు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వ హించారు. వేకువజామునే ప్రధాన అర్చకులు వేదాంతం వినోద్ ఆచార్య సుప్రభాత సేవ చేసి స్వామివారి మూల విరాట్‌కు పలు అభిషేకాలు, అలంకరణలు వడమాల, ఆకుపూజలు చేశారు. అనంతరం విష్ణు పారాయణం,అష్టోత్తర పూజలు అర్చనలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు,భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు పొందారు.

## వైసీపీ కార్యాలయంలో

# సెమీ క్రిస్మస్ వేడుకలు

**జగ్గయ్యపేట డిసెంబర్24 సూర్యన్యూస్** స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వర రావు,చిల్లకల్లు మాజీ సమితి అధ్యక్షులు మరియు జగ్గయ్యపేట మాజీ జడ్పిటిసి సభ్యులు కనపర్తి శేషగిరిరావు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ




సందర్భంగా తన్నీరు నాగేశ్వర రావు మాట్లాడుతూ అందరూ ఏసుప్రభువు చూసిన మార్గంలో పయనిస్తూ జాలి,దయ,కరుణ కలిగి ఉండాలన్నారు.అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు, నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యేకమైన ప్రార్ధనల అనంతరం జగ్గయ్యపేట క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఆనంద్ పాల్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, బూడిద నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ హాఫీజున్నీసా – ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, నంబూరు రవి, మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి,పెంటి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి నాగబాబు, మన్నె ఆప్పారావు, గోగుల వెంకయ్య, గంగెల్లి వినోద్ కుమార్, వివిధ అనుబంధ విభాగాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను

# పరిశీలించిన ఏపీవో రామన్న

**సి.బెళగల్ డిసెంబర్ 24 సూర్యన్యూస్** మండలంలోని ముడుమల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించడానికి మండల ఏపీవో రామన్న హాజరయ్యారు ఈ సందర్భంగా ఏపీవో రామన్న మాట్లాడుతూ కూలీలు



కొలతలు తగ్గినట్టుగా పనులు చేస్తే సరైన వేతనం చెల్లిస్తామని తెలియజేశారు. అలాగే మాస్టర్ వెరిఫికేషన్ చేసి మొబైల్ ద్వారా హాజరును అప్లోడ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏపీవో రామన్న, ఫీల్డ్ అసిస్టెంట్ కాసిం, ఉపాధి హామీ మెటీలు, కూలీలు పాల్గొన్నారు.

# గమ్యం స్కూల్‌లో ఎన్‌సీసీ నేవల్ వింగ్ ప్రారంభోత్సవం

**విద్యార్థి దశలోనే క్రమశిక్షణ ఐక్యమత్యం అలవర్చుకోవాలి.... గమ్యం శివ**

**పెదపూడి డిసెంబర్ 24 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గొల్లల మామిడాడ గ్రామం గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో మంగళవారం ఎన్‌సీసీ నేవల్ వింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కర్రిశివా రెడ్డి అధ్యక్షత వహించాగా ప్రధాన అతిథులుగా కాకినాడ నుండి 6(ఎ)నావల్ యూనిట్ 5(ఎ) కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ అక్షయ్ అరుణ్, అలాగే మండల విద్యాశాఖ అధికారి(2) సి వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ఎన్‌సీసీలో పాల్గొనడం విద్యార్థులకు గొప్ప అవకాశం అని, ఇది భవిష్యత్ కెరీర్ మరియు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలియజేశారు. కరస్పాండెంట్ శివా రెడ్డి మాట్లాడుతూ, గత 7 సంవత్సరాలుగా తమ పాఠశాలకు




ఎన్‌సీసీ అందు బాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులు భవిష్యత్ విద్య మరియు ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లతో కలిగే ప్రయోజనాలను ఆయన విశ్లేషించారు. గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ చుట్టుపక్కల ప్రైవేట్ పాఠశాలల్లో ఎన్‌సీసీ అందుబాటులో లేకపోవడం గమనార్హమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు, గమ్యం ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కె. విశ్వేశ్వర రాజు, గమ్యం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ,ఎస్.వి.కృష్ణా రెడ్డి, కె. సత్యనారాయణ రెడ్డి (ట్రాక్టర్ సతీబాబు), మరియు కె. సుబ్బిరెడ్డి, విద్యార్థులకు మరియు గమ్యం యాజమాన్యానికి శుభాభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు గ్రామ ప్రజలు మళ్లీ ఎన్సిసి గమ్యం స్కూల్లో ప్రారంభం కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పచ్చని గ్రామాల్లో చిచ్చు రేపుతున్న
# ఇసుకసురులు..!

**చూద్దాం చేస్తున్న సంబంధిత అధికారులు..!**

**పామిడి డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక గృహ నిర్మాణాలకు మాత్రమే ఉచితంగా అని చెబితే సంబంధిత అధికారులకు



ముడుపులు ముట్టు చెప్పి పచ్చని గ్రామాలలో చిచ్చు రేపుతున్నారని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్న వివరాల్లోకి వెళితే గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండల పరిధిలో గతంలో కొన్ని గ్రామాలు ఫ్యాక్షన్ కి తెరలేపి జిల్లాలోని పేరు మోసిన గ్రామాలుగా మరల అక్రమిస్తొ ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఇసుకసురుల గతంలో కత్రిమల పాల్యం అప్పాజీపేట ఎద్దులపల్లి గ్రామాలలో నిరంతరం గొడవలు ఉండేవి గతంలో కొంతమంది అధికారులు వచ్చినప్పుడు ప్రశాంతంగా ఉండి ఇసుకను అడ్డుకునేవారు ఇప్పుడున్న అధికారులు కొంతమంది చూసి చూడనట్లు వ్యవహరించడంతో నిరంతరం కత్రిమల పాలెం అప్పాజీపేట ఎద్దులపల్లి దగ్గర రోజుకు పందుల సంఖ్యలో ఇసుకలు అక్రమ రవాణా చేస్తూ ఇసకాసురులు కేవలం వారి సంపాదన కోసం చేద్దాం చూస్తూ కొంతమంది అండదండలతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అడ్డుకునే నాధుడు లేకుండా పోయారు ఎవరైనా పల్లె గ్రామాల వారు నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అడిగే నాథులు లేకుండా పోయాడని ఆయా గ్రామాలు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమిస్తూ రావాలి అరికట్టి ప్రశాంతంగా ఉండే గ్రామాలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సిఎస్ఐఆర్ లో ఉద్యోగాలకు
# దరఖాస్తుల ఆహ్వానం



**మణుగూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్:** హైదరాబాదులోని సీఎస్ ఐఆర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ లో ఐటిఐ పూర్తి చేసిన వారికి ఉద్యోగాల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐ లో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, లేబరేటరీ అసిస్టెంట్, ఆరెండేసి, ఎం ఎం వి, డ్రాట్స్మన్ సివిల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు ఆన్లైన్లో తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. పూర్తి వివరాల కోసం http://www.iict.res.in వెబ్సైటు లో చూసుకోవాలని తెలిపారు. ఈనెల 26 లోగా తమ దరఖాస్తులను ఆన్లైన్లో అందజేయాలన్నారు.

## గౌరీపట్నం గ్రామంలో రెవెన్యూ సదస్సులు




**దేవరపల్లి డిసెంబర్ 24 సూర్య న్యూస్** దారులు మండలం లోని గౌరీపట్నం గ్రామంలో తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించబడింది ఈ సందర్భంగా అభివృద్ధి కోసం రక్షణ కోసం ప్రభుత్వం కష్టపడి శ్రమిస్తుందని తెలియజేశారు గ్రామంలో రెవెన్యూ సంస్థలను తగ్గినయోగం చేసుకోవాలని అని కోరారు అనంతరం ముంపు ప్రదేశాలను తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు రెవెన్యూ సదస్సులో ఏడు దరఖాస్తులు వచ్చినవిని ఎఫ్ లైన్ 2 ఆర్ ఓ ఆర్ 2 మీ సేవ సర్వీసులపై 3 వచ్చినట్లు తెలియజేశారు.

## నలుగు రోజులు స్తంభించునున్న...
# ఏపీజీవీబీ బ్యాంకు సేవలు

**రీజనల్ మేనేజర్ ఎస్.సతీష్చంద్**



**పాడేరు డిసెంబర్ 24సూర్య న్యూస్:** భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఆదేశాల మేరకు వరంగల్ ప్రధాన కార్యాలయం కేంద్రంగా ఏపీజీవీబీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో తమ కార్యకలాపాలను విభ జించడం జరుగుతుందని బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎస్.సతీష్చంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకూ బ్యాంక్ సేవలు, ఏటీఎం కార్డులు, ఆన్లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్య కలాపాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 1వ తేదీ నుంచి బ్యాంక్ సేవలు వినియోగ దారులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## ఎవరు పరిధిలో వాళ్ళు వివాదం లేకుండా
# వేట సాగించాలి

**డిఎస్పి వై గోవింద్ రావు**

**ఆత్రేయపురం డిశంబర్ 25సూర్య న్యూస్ :** ఎవరు పరిధిలో వాళ్ళు వివాదం లేకుండా వేట సాగించాలని కొత్తపేట డిఎస్పి వై గోవింద్ రావు అన్నారు. మంగళవారం



బొబ్బర్లంక, ధవళేశ్వరం గ్రామము లకు సంబంధించి ఫిషర్ మేన్ సొసైటీ సభ్యులతో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు పరిధిలో వాళ్ల వేట సాగించాలన్నారు.చేపల వేట శాంతియుతంగా చేసుకోవాలని, రొయ్య సీడ్ వారి పరిధిలో మేరకు పట్టుకోవాలని సూచించారు.ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు తెలియపరచి శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. లేదా ఘర్షణ వాతావరణం ఏర్పడితే ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ఈ మీటింగ్ సమావేశంలో ఎస్సై ఎస్ రాము ఉన్నారు.

## నాగేశ్వర స్వామి దేవస్థానం భూముల త్రవ్వకాలను...
# వెంటనే నిలుపుదల చేయాలి

**నిబంధనలకు విరుద్ధంగా ప్రవుతున్న చాపల చెరువులు..!...పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం**

**అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళితులు..!**

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** కృత్తివెన్ను మండలం సీతనపల్లి నాగేశ్వర స్వామి దేవస్థానం భూములను గత కొన్ని నెలలుగా చేపల చెరువులుగా మార్చి పెద్ద ఎత్తున







త్రవ్వకాలు చేపడుతుంది సంబంధిత అధికార యంత్రాంగం నిమ్మకనీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని ఆ గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు ఆ ఎస్సీ కాలనీలో సుమారు 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి అందరూ వ్యవసాయ కూలి పని చేసుకుంటూ వారి వారి కుటుంబాలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు గ్రామంలో నాగేశ్వర స్వామి దేవస్థానం ఉండగా ఆ దేవస్థానం కింద ఉన్న భూములను దేవాదాయ శాఖ అధికారులు భీమవరం చెందిన వ్యక్తులకు లీజుకు ఇచ్చారు ఆ భూములు గ్రామాన్ని ఆనుకుని ఉండుటవలన చేపల చెరువులు తవ్వితే పలు ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని గ్రామస్తులు అధికారులకు ప్రజాప్రతినిధులకు అనేకసార్లు అర్జీల రూపంలో విన్నవించారు కానీ దళితవాడ ప్రజల మాటలను ఎవరు పట్టించుకోకుండా ఎవరి పని వారు చేసుకుంటూ పోతున్నారు నిబంధనలకు విరుద్ధంగా చెరువుల త్రవ్వకాలు జరుగుతుంటే మండల జిల్లా అధికారులు సైతం పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి చాపల చెరువులను త్రవ్వడం వలన గ్రామానికి ముంపు సమస్య ఉండటమే కాకుండా అక్కడ వాడు మందుల కారణంగా గ్రామ ప్రజలు అనారోగ్య పాలయ్యే పరిస్థితి నెలకొందని దళితులు అధికారులకు మొరపెట్టుకున్నారు కానీ అధికారులు పట్టించుకోకపోవడం వలన గత 18 నెలల నుండి చెరువుల త్రవ్వకాలు నిర్వహిస్తున్నారు దీని కారణంగా పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు ఉండటం వలన గ్రామ రహదారులు ధ్వంసం అవటమే కాకుండా గ్రామ ప్రజలు రాకపోకలకు కూడా ఆటంకం గా మారింది ఇది ఇలా ఉండగా గ్రామంలో 50 ఎకరాల మంచినీటి చెరువు ఉండగా ఆ నీటిని 16 గ్రామాల ప్రజలు వాడుతున్నారు ఆ నీటిని త్రాగటం ఇతర అవసరాలకు వినియోగించడం వలన మంచినీటి చెరువు పైనే 16 గ్రామాల ప్రజలు ఆధారపడి ఉన్నారు పెద్ద ఎత్తున చేపల చెరువులు త్రవ్వడం వలన 16 గ్రామాల ప్రజలు వినియోగించే మంచినీరు చెరువులో నీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉందని దళితవాడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చెరువులు పెద్ద ఎత్తున త్రవ్వే ముందు చుట్టుపక్క గ్రామాల ప్రజల అంగీకారం ముందుగా తెలుసుకోవాల్సి ఉంది ఆయా గ్రామాల ప్రజల అంగీకారం లేకుండా చెరువుల త్రవ్వకాలు చేపట్టరాదు ఏ ఒక్కరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే చెరువుల త్రవ్వకాలు ఏంటి నిలిపివేయాలి అంతేకాకుండా జిల్లా అధికారుల పరిశీలన కూడా ఉండవలసి ఉంది ఒక ప్రక్కన గ్రామ ప్రజల అంగీకారం మరో ప్రక్కన జిల్లా మండల ఉన్నతాధికారుల పరిశీలన ఉన్న తరువాతే చెరువుల త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వాలి ఇవేమీ లేకుండా ప్రజల అంగీకారం లేకుండా పెద్ద ఎత్తున గత 18 నెలల నుండి చెరువుల త్రవ్వకాలను చేపడుతున్నారంటే అనుమానించక తప్పటలేదు గ్రామానికి ఆనుకుని చెరువులను త్రవ్వడం వలన గ్రామంలోని చిన్న పిల్లలు ఎక్కడ అటువైపు వెళ్లి ప్రమాదానికి గురి అవుతారని తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు మేము దళితులమై పుట్టడమే పాపమా మా మాటలు అధికారులు పట్టించుకోరా అని దళితవాడ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా మండల స్థాయి అధికారులు గ్రామంలోనే దళితులతో చర్చలు జరిపి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని నిబంధనలకు విరుద్ధంగా తాగుతున్న చెరువులను నిలుపుదల చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు అధికారులు ఎలా స్పందిస్తా రో వేచి చూద్దాం.

# ఏబిఏపి సేవలు అభినందనీయం

**తహశీల్దార్ రాఘవరెడ్డి**

**మణుగూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్:** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా సేవలు అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



మణుగూరు మండలం తహశీల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. సోమవారం కేరళ రాష్ట్రం లోని శబరిమల అయ్యప్పస్వామి వారి దర్శనంకు వెళ్లే మార్గం మధ్యలో గల ఏబిఏపి అన్నదాన మందిరం సంద ర్శించి అన్నప్రసాదం స్వీకరించారు. దూర ప్రాంతాల నుండి వస్తున్న దక్షిణ రాష్ట్రల అయ్యప్ప స్వాములకు, అయ్యప్ప భక్తులకు ఏబిఏపి వారు చేస్తున్న అన్నదానం కార్యక్రమంను చూసి అభినందిచారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంస్థ తరుపున చేస్తున్న సేవలు, అన్నదాన క్యాంప్ అధికారి సిరిసేటి రాజేష్ గౌడ్, నాగవీరన్న, ముఖ్యంగా శబరిమల దర్శనంలో వెంట ఉండి సహకరించిన సైదా నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఏబిఏపి సభ్యులను ప్రశంసిస్తూ తమ వంతు సహకారంగా అన్నదానంకు రూ.5 వేలు విరాళంగా అందజేశారు. ఏబిఏపి వారు అందిస్తున్న ఈ అన్నదానం ఇరు తెలుగు రాష్ట్రలకు సంబంధించిన అయ్యప్ప స్వాములు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ రెడ్డి అడ్వకేట్, నరేష్, నవీన్, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పామిడి డిసెంబర్ 24 సూర్య న్యూస్** పట్టణంలోని స్థానిక బీసీసీ రోడ్ నందు గల శ్రీ నలంద పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ



కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలో నాటక ప్రదర్శన చేయగా పాఠశాల డైరెక్టర్ ఎండి రవి మాట్లాడుతూ ఏసు అంటే రక్షకుడని పాపులను రక్షించుటకు దేవుడు మనిషి రూపంలో పుట్టాడని క్రైస్తవులకు బైబిల్ పవిత్ర గ్రంథమని ఈ గ్రంథంలో క్రీస్తు పుట్టుక మరియు ఆయనను శిలువ వేయబడ్డ ఘటనలు మరియు పాపులను రక్షించుటకు ఏసు తన పరిశుద్ధ రక్తాన్ని చిందించాడని అలాగే మనం ప్రతి మతాన్ని కులాన్ని ఆచారాలను గౌరవించాలని అదే మన భారతదేశ గొప్పతనమని కొనియాడగా ఏది ఏమైనా పామిడి పట్టణంలో శ్రీ నలంద నందు కులమతాలకు అతీతంగా అందరికీ బోధించి సమన్యాయం పాటించడంలో విద్యాసంస్థలు ఉన్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు క్రిస్మస్ సందర్భంగా అనే నాటిక తల్లిదండ్రులు ఎంతో ఆకట్టుకునే విధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయి నీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన
# జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** జిల్లాలో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. "ఏసుక్రీస్తు" ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని కలెక్టర్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు



చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని, అన్ని రంగాల్లో జిల్లా మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కలెక్టర్ కోరారు.

## కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పై చట్టపరమైన
# చర్యలు తీసుకోవాలి

**అల్లూరి జిల్లా డి సి సి అధ్యక్షులు శతక బుల్లిబాబు**

**పాడేరు డిసెంబర్ 24 సూర్య న్యూస్:** పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి ,బీజేపీ నేత అమిత్ షా బాబాసాహెబ్ భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు దృష్ట్యా ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా డి సి సి అధ్యక్షుడు శతక.బుల్లిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపి , నిరసన కార్యక్రమం



చేపట్టి ,అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని కలిసి అమిత్ షా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంతల.కృష్ణారావు ,గంగపూజారి.రంజిత్ కుమార్ ,నవీన్ ,సోమేశ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

**కర్నూలు డిసెంబర్ 24 సూర్య న్యూస్** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి వర్యులు మరియు జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు టి.జి. భరత్ జిల్లా ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనల ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారని వారు తెలిపారు.. క్రీస్తు అనుసరించిన





మార్గం ఎంతో ఆదర్శమన్నారు. ఏసుక్రీస్తు గొప్ప శాంతి దూత అని, శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో వెల్లి విరియాలని మంత్రులు ఆకాంక్షించారు. జిల్లాలోని క్రైస్తవ సోదరసోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

సూర్య
బుధవారం 25 డిసెంబర్, 2024

## ఘనంగా మాల గుండ్ల వకీలు పెద్దయ్య
# వర్ధంతి కార్యక్రమం



**గోరంట్ల డిసెంబర్ 24 సూర్య న్యూస్** పెనుగొండ మాజీ శాసన సభ్యులు,మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ తండ్రి వకీలు పెద్దయ్య 19 వ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధర్మవరం పట్టణ కేంద్రంలో గల ఆయన సమాధి వద్ద వర్ధంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి మాల గుండ్ల కుటుంబ సభ్యులు అభిమానులు పెద్ద ఎత్తున నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సరోజ నాగేనాయక్, సమరసింహారెడ్డి, వార్డు మెంబర్ రంగారెడ్డి, తులసి,జైపాల్ రెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చలికాలంలో బరువు తగ్గించే ఫుడ్స్ ఇవే



**పులివెందుల డిసెంబర్ 24 సూర్య న్యూస్:** ఫైబర్ ఎక్కువ ఉండే స్వీట్ పొటాటో, తినడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది స్నాక్స్ తినాల్సిన అవసరం ఉండదు క్యారెట్ క్యాలరీలు తక్కువ పీచు ఎక్కువ దీంతో బరువును తగ్గించుకోవచ్చు, నిత్యం మన డైట్ లో ఇందులో ఆకుకూరలు ఉండా ల్సిందే వీటిలోనీ నిరు మినరల్స్, విటమిన్స్, ఆకలిని సంపుత్పరిచి, జీర్ణశక్తిని పెంచుతాయి బీట్ రూట్ లో నీరు, ఫైబర్ ప్రోటీన్లు, ఉంటాయి, కాజు, బాదం అవిశేషాలకు, ప్రాధాన్యత తప్పనిసరి, ఇవి తినడం వల్ల, మన ఆరోగ్యం చాలా చక్కగా ఉంటుంది.

## బీసీ విద్యార్థుల ఛలో హైదరాబాద్
# గోడ పత్రిక ఆవిష్కరణ

### పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటిని విడుదల చేయాలి

### జాజుల లింగం గౌడ్

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 25సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న పీజు రియంబర్స్మెంట్ బకాయి లన్నీ విడుదల చేయాలని కోరుతూ జనవరి 8న జరిగే బీసీల సమల శంఖారావం గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిల నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బడా కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి ముందుగా పేద విద్యార్థుల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని అన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ సాధన కోసం జనవరి 8న హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల సమర శంఖారావంనీకి పెద్ద ఎత్తున తరలి రావాలని జాజుల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ బీసీ జేఏసీ కన్వీనర్ గుండెబోయిన నాగేశ్వరరావు, యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య,బీసీ మహిళా సంఘం నియోజకవర్గం అధ్యక్షురాలు సందేనబోయేన జయమ్మ,బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి,బీసీ యూవజన పట్టణ నాయకులు దోనేటి శేఖర్ ముదిరాజ్, బాలాజీ,అరవిందు, వివేకానంద,కరీం,సంజన స్రవంతి, వినిత,మానస, లక్ష్మి నాజియా,సానియా, సమీరా తదితరులు పాల్గొన్నారు.



## ఎపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గారావుకి కొవ్వూరు
# ఎంఎల్ఏ ముప్పిడి పరామర్శ

**తాళ్ళపూడి డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తల్లి దున్నా వీరమ్మ (102) శుక్రవారం రాత్రి మరణించారు. స్థానిక శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు సోమవారం రాత్రి దుర్గారావును పైడిమెట్టలో వారి గృహంలో పరామర్శించి దుర్గారావు తల్లికి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ తల్లిగారు అధిక ఆయుష్షుతో జీవించడం గొప్ప విషయం అన్నారు దుర్గారావు కుటుంబానికి ఆదరణ మాటలు అందించారు ఉపాధ్యాయ ఉద్యమంలో దుర్గారావు ఇంకా ముందుకు వెళ్లాలని, ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని కోరారు తన కుటుంబాన్ని పరామర్శించిన ఎం ఎల్ ఏ ముప్పిడికి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు.







# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీ

### సర్వే సిబ్బందికి ప్రజల సహకరించాలి

### సర్వేలో పాల్గొన్న సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

**మహబూబాబాద్ డిసెంబర్ 24 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించిందని అర్హులైన ప్రతి లబ్దిదారునికి విడతలవారీగా ఇందిరమ్మ ఇల్లు పంపిణీ జరుగుతుందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం బయ్యా రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ తో కలిసి సర్వేలో పాల్గొని లబ్ధిదారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పంపిణీ జరుగుతుందని,ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.సర్వేకు వచ్చే సిబ్బందికి పూర్తి వివరాలు తెలియజేసి సహకరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,పగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్,గ్రామ పంచాయతీ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసమే రూపొందించిన చట్టాన్ని
# ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

**కర్నూలు డిసెంబరు 24 సూర్య న్యూస్** వినియోగదారులు వారికి ఉన్న హక్కుల పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అందుకు రూపొందించిన చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు.మంగళవారం సిల్వర్ జూబ్లీ కళాశాల ఆడిటోరియంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో మొదటగా వినియోగదారుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అందుకు అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం డిసెంబరు 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఈ చట్టంలో వివిధ రకాల సవరణలు చేయడం జరిగిందని తద్వారా ఆన్లైన్ మాధ్యమంలో కొనుగోలు చేసిన వస్తువులు కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. వినియోగదారులు రోజు వారి దినచర్యలో భాగంగా నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాసిరకం, ఎక్స్పైరీ లేని మందులు కొనుక్కోకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఎంఆర్పి ధరలకే కొనుగోలు చేయాలన్నారు. రోడ్ల మీద చేసే విక్రయించే ఆకర్షణీయమైన తినుబండారాలను తినడం వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కళాశాల ఆవరణంలో వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్/ల్యాబ్స్ ను విద్యార్థులు కూడా పరిశీలించాలన్నారు. అదే విధంగా ఈ మధ్య సైబర్ నేరాల ఎక్కువ శాతం పెరిగాయని అందుకు వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోన్ కు వచ్చే సందేశాన్ని కొంత మందికి షేర్ చేస్తే ఐఫోన్ బహుమతిగా లాంటి సందేశాలు ఫార్వర్డ్ చెయ్యడం, తెలియని లింక్స్ క్లిక్ చేయడం, ఓటిపిలు షేర్ చేయడం వల్ల సైబర్ నేరగాళ్లకు చిక్కుకునే అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారుల అవగాహన కోసం కేంద్ర ప్రభుత్వం జాగో గ్రాహ్ జాగో (వినియోగదారుడా మేలుకో) అనే స్టాండర్డ్ స్లోగన్ కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు..జాగృతి యాప్ ద్వారా వినియోగదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా డిసెంబరు 18వ తేది నుంచి డిసెంబరు 24వ తేది వరకు వినియోగ దినోత్సవ వారోత్సవాలు కూడా విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ మాట్లాడుతూ ఈ తరహా వర్కషాప్స్ లు కూడా క్లస్టర్ యూనివర్సిటీలో వారి విద్యార్థుల గ్రూపుల వారీగా ఏర్పాటు చేసి వినియోదరుల కమీషన్ సభ్యుల సలహాలను కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఏ వస్తువు కొన్న అందులో ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ఈ చట్టాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వినియోగదారుల సంఘం సభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల కమీషన్ పనితీరు విపులంగా వివరిస్తూ వినియోగదారుడు కొన్న వస్తువుల్లో కానీ, సేవల్లో కానీ ఏదైనా లోపం ఉంటే అది క్వాలిటీ, క్వాంటిటీ, ప్యూరిటీ పరంగైనా ఎలాంటి పరమైన లోపాలు ఉన్నా వినియోగదారుల హక్కుల కమీషన్ లో ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ వినియోగదారుల కమీషన్ లో జ్యుడీషియల్ పదవిలో పదవీ విరమణ పొందిన వారు ఉంటారన్నారు. జిల్లా కమీషన్ లో 50 లక్షల వరకు కేసు వేసుకోవచ్చు అని, 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు రాష్ట్ర కమీషన్ లో, 2 కోట్ల నుంచి 10 కోట్ల వరకు జాతీయ కమీషన్ లో కేసు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అయితే అందుకు అయ్యే ఖర్చుకు సంబంధించి 5లక్షల వరకు ఎటువంటి ఫీజు లేదని, 5 లక్షల నుంచి 10 లక్షల వరకు వంద రూపాయలు, 10 లక్షల నుంచి 20 లక్షల వరకు నాలుగు వంద రూపాయలు, 30 లక్షల నుంచి 50 లక్షల వరకు వెయ్యి వంద రూపాయలు చెల్లించాలని, అదే రాష్ట్ర కమీషన్ కు వెళ్ళినప్పుడు రూ.2500/- వరకు, జాతీయ కమీషన్ కు వెళ్తే రూ.7వేల వరకు పోస్టల్ ఆర్డర్ ద్వారా చెల్లించాలన్నారు. వినియోగదారుడు ఫిర్యాదు చేసిన 21 రోజుల్లో నెంబర్ ఇచ్చి 90 రోజుల్లో కేసులను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. కమీషన్ ఆర్డర్ ఇచ్చిన 45 రోజుల్లో నగదు చెల్లించాలని లేని యెడల 3 సం.లు జైలు శిక్ష, 25వేల నుండి లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. 1986 యాక్ట్ ప్రకారం వినియోగదారుడు ఎక్కడ కొంటే అక్కడే కేసు వేసే అవకాశం ఉందని, కానీ 2019 చట్టంలో చేసిన సవరణల ప్రకారం వినియోగదారుడు ఎక్కడ కొన్న అతడు నివాసం ఉండే జిల్లాలో కేసు వేసుకునే వెసులుబాటును కల్పించడం జరిగిందన్నారు. ఈ కేసులను వినియోగదారుడే స్వయంగా వాదించుకొని న్యాయం పొందగలరని తెలిపారు.అదే విధంగా జిల్లా పౌర సరఫరాల అధికారి, ఆహార భద్రత అధికారి వినియోగదారుల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.అనంతరం వినియోగదారుల దినోత్సవానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా నైస్ కంప్యూటర్స్ సంస్థ వారు రూపొందించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారి జాయింట్ కలెక్టర్ ను శాలువ, మొమెంటోతో సత్కరించారు. అంతకుముందు కళాశాల ఆవరణంలో ప్రాంతీయ ప్రయోగశాల నీటి నమూనాల పరిశీలన స్టాల్, తూనికల కొలతల శాఖ స్టాల్, ఔషద, ఫుడ్ సేఫ్టీ స్టాల్ ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.అనంతరం సిల్వర్ జూబ్లీ కళాశాల విద్యార్థినిలు జాతీయ వినియోగదారుల దినోత్సవానికి సంబంధించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. వినియోగదారుల దినోత్సవానికి సంబంధించి నిర్వహించిన వ్రాత, వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులను కార్యక్రమానికి హాజరైన అతిథులు ప్రశంస పత్రాలు అందజేసిన అభినందించారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, ఆర్టీఓ లాల్ సింగ్ చౌహాన్, ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్, ఎల్డిఎం రామచంద్ర రావు, మున్సిపల్ హెల్త్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర రెడ్డి, ఔషద నియంత్రణ అధికారి రమాదేవి, వినియోగదారుల సంఘం కార్యదర్శి శివమోహన్ రెడ్డి, సివిల్ సప్లైస్ సిబ్బంది, కెవిఆర్ కళాశాల, సిల్వర్ జూబ్లీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# పెసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకుందాం



**పాడేరు డిసెంబర్ 24సూర్య న్యూస్:** పెసా చట్టం (పంచాయతీ రాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం -1996) ను గుత్తులపుట్టు పంచాయతీ పరిధిలో పటిష్టం గా అమలు చేసుకుందామని కోడా సురేష్ కుమార్ అన్నారు, మంగళవారం ఎన్డిఏ ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి రెహమాన్ ఆధ్వర్యంలో పెసా చట్టం ఆమోద దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. గ్రామ సభ లో ఆయన మాట్లాడాతూ ...గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, సంస్కృతి పరీరక్షనకు, గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండటానికి ఈ చట్టం పనిచేస్తుందనీ అన్నారు, త్వరలో జరిగే పీసా కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పంచాయతి ప్రజలు సహకరించాలని కోరారు,దిలీప్ సింగ్ బూరియా ఆధ్వర్యంలో పెసా చట్టాన్ని రూపొందించారని, 1996 డిసెంబర్ 24 నుంచి ఈ చట్టం అమలు లోకి వచ్చిందనీ అన్నారు, ప్రభుత్వం నుంచి ప్రజలకు రావాల్సిన పథకాలు అందించేందుకు, అటవీ ఉత్పత్తుల క్రయ, విక్రయం, పంచాయతీ పరిధిలోనీ గనులకు అనుమతులు మంజురు వంటివి చెయ్యటానికి పెసా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు,గిరిజన యువత పీసా చట్టం పై అవగాహనా పెంపోందించుకోవాలని పిలుపు నిచ్చారు, గత వైస్సార్సీపీ ప్రభుత్వం పెసా కమిటీ లను పూర్తిగా నిర్వీర్యం చేయగ, ప్రస్తుత ఎన్డిఏ ప్రభుత్వం మరల ఊపిరి పోస్తుందన్నారు, జనవరి మూడు నుంచి జరిగే పెసా కమిటీ లో గిరిజన హక్కులు, చట్టాల పై అవగాహనా కలిగిన వ్యక్తులు పోటీలో నిల్చొవాలని అన్నారు,ఈ కార్యక్రమం లో సర్పంచ్ సాగిన బాబూరావు పడల్, యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, ఎంపీటీసీ సన్యాసిరావు, విఆర్వో రమనతల్లి పంచాయతి సిబ్బంది, వార్డు సభ్యులు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు సంబంధించి...
# రెవెన్యూ సదస్సులో 26 అర్జీలు

**హొళగుంద డిసెంబర్ 24సూర్య న్యూస్:** మండలంలోని కోగిలతోట గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు జెడ్పిటిసి బావ కురువ శేషప్ప ఆధ్వర్యంలో తహసిల్దారు సతీష్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులు రెవెన్యూ సదస్సులతో తమ పంట పొలాలకు భూములకు సంబంధించిన సమస్య లు ఏవైనా ఉంటే వాటిని రెవెన్యూ సదస్సులలో పరిష్కరించు కోవ చ్చునని తహసిల్దారు సతీష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ఈ రెవిన్యూ సదస్సు ద్వారా తమ భూములకు సంబంధించి సుమారు 26 అర్జీలను సమర్పి ంచారు. అంతేకాకుండా రెవెన్యూ సదస్సుల ద్వారా తమ సమస్యలు వెంటనే పరిష్కరించుకొని ఏవైనా వన్ బి అడంగల్ తదితర మార్పులు చేర్పులు ఉన్నా కూడా రెవెన్యూ సదస్సులలో అర్జీల అందించి పరిష్కరించుకోవాలని రెవిన్యూ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురాంజనేయులు, సచివాలయ సర్వేయర్లు సలీం, సచివాలయ సిబ్బంది రెవిన్యూ అధికారులు డీలర్ శేషి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితర గ్రామ నాయకులు వెంకటేష్, పాల్గొన్నారు.





## 73వ రాజ్యంగా సవరణ బుర్య కమిటీ నివేదిక వల్ల ఆదివాసులకు
# అనేక హక్కులు, పిసా గ్రామ సభలో సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి

**పాడేరు డిసెంబర్ 24సూర్య న్యూస్:** ముంచింగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయితీ లో మంగళవారం జరిగిన పిసా గ్రామసభ జరిగింది ఇ సందర్భంగా సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతూ దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం తదుపరి దేశంలో పరిపాలన వ్యవస్థ ఒక పద్దతి ప్రకారం ఉండాలని 1992 73 వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగం లో ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం మూఢంచేలా వ్యవస్థ గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ అలాగే 72 వ రాజ్యంగా సవరణ ద్వారా మున్సిపల్ పరిపాలన వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అలాగే 73 వ రాజ్యాంగం సవరణ ద్వారా మహిళలకు రిజర్వేషన్స్ వెనక బడిన ఎస్సి ఎస్టీ బీసీ రిజర్వేషన్స్ అలాగే పంచాయితీ లో వార్డ్ మెంబెర్స్ మొదలు కొని పదవి కాలం ఐదు సంవత్సరాలు ఉండే విధంగా నిర్ణయాలు అలాగే నిధులు కేటాయింపు పైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని 1992 రాజ్యంగా సవరణ ద్వారా రాష్టాలకు చట్టం చేసే అవకాశం వచ్చిందని 1994 లో ఏపీ పంచాయితి రాజ్ వ్యవస్థ ఏర్పడిందని ఆర్టికల్ 243 %వీ% ప్రకారం ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు జీవన విధానం జీవన సైలి పై అధ్యయన కమిటీ 1993 లో మధ్య ప్రదేశ్ ఎంపీ, బుర్య కమిటీ నివేదిక కేంద్రం కొరిందని 1995 లో బుర్య కమిటి నివేదికలో ఆదివాసీ కొండల్లో నివసించె ఒక్క ఇల్లు ఉన్న ఒక గ్రామంగా గుర్తించాలని ఆదివాసీ ప్రాంతం లో అధ్యక్ష గ్రామ మండల అధ్యక్షా స్థానాల్లో గిరిజనులకే కేటాయించలని జనాభా ప్రత్తిపాధికానా నిధులు కేటీయించాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో సగం కంటే ఎక్కు స్థానాలు గిరిజనేతరులకు కేటాయించకూడదని బురియా కమిటీ నివేదిక ఇచ్చిందని 1996 లో పిసా పంచాయితీ రాజ్ షెడ్యూల్ ప్రాంత విస్తరణ చట్టం వచ్చిందని గ్రామ సభ అనుమతి లేకుండా ఏ పని చెయ్యకూడదని ల్యాండ్ ఎక్స్ప్లుషన్ గ్రామ సభ అనుమతి తోనే జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1998 లో ఏపీ పిసా చట్టం ఏర్పాటు చేసిందని అయితే 1996 యాక్ట్ ప్రకారం గ్రామ పంచాయతీ కీ పూర్తి అధికారం ఉందని మళ్ళీ 1998 యాక్ట్ ప్రకారం ల్యాండ్ ఎక్స్ప్లుషన్ మండల పరిషత్ కీ ఇచ్చారని 1998 నుండి 2011 వరకు అంటే 13 సంవత్స రాలు పట్టిందని పిసా గ్రామాల ప్రకటన రెండు సంవత్సరాలు పట్టిందని 2014 లో పిసా ఎన్నికలు జరిగాయాని మళ్ళీ 10 సంవత్సరాల తరవాత కూటమి ప్రభుత్వం లో ఎన్నికలలు వచ్చే నెల జరుగుతయాని ఎన్నికల ద్వారా గిరిజన హక్కులు చట్టాలు కాపాడుకొనే అవకాశం పిసా కమిటీకి ఉందని సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి భాస్కర్,ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, వీఆర్వో శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి, వార్డు మెంబెర్స్, సచివాలయ సిబ్బంది,గ్రామ పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కంబదహాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**సి.బెళగల్ డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** మండలంలోని కంబదహాలు మరియు సి.బెళగల్ రైతు సేవా కేంద్రాలలో పోలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ నిర్వహించారు. అదేవిధంగా రైతులకు తో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి కంది పంటను ప్రభుత్వము మార్క్ ఫెడ్ ద్వారా ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధర ఆధారంగా ప్రభుత్వము కందులు కొనుగోలు చేస్తుందని వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఎవరైనా రైతు సోదరులు ప్రభుత్వమునకు కందులను అమ్ము దలుచుకునేవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిలను సంప్రదించి రిజిస్ట్రేషన్ తెలుసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు .అదే విధంగా కంపాడు గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ విభాగాన్ని మండల వ్యవసాయ అధికారి సందర్శించారు .అక్కడ సాగు చేసినటువంటి వివిధ రకాల కూరగాయల పంటలను పరిశీలించారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రతి ఒక్కరు ఎరువు పురుగుమందులు వినియోగించని ఆహారాన్ని తీసుకుంటే ఎలాంటి వ్యాధి బారిన పడకుండా ఉంటారు . ఈ కార్యక్రమంలో హిమబిందు మరియు వీహెచ్ఏ శశిదేవి , రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లి వెంకన్నకు భక్తులు 50,000 విరాళం

**ఆత్రేయపురం డిసెంబర్ 25సూర్య న్యూస్ :** ఏడువారాల వెంకన్నకు భక్తులు విరాళం అందజేశారు.ఏడు వారాలు ఏడు శనివారాలు ఏడు ప్రదక్షిణలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడే అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. హైదరాబాద్ సరూర్ నగర్ చెందిన సరిపల్లె వెంకట పతిరాజు సత్యవతి దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి 50,000 రూపాయలు అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులు అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు, అభినందించారు. అనంతరం సూపర్డెంట్ రాంబాబు దాతలకు స్వామివారి చిత్రపటం అందించి సత్కరించారు.



### గాడెల్లి జోసెఫ్ ఛారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో


## వృద్ధులకు బట్టలు పంపిణీ

**మచిలీపట్నం డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** క్రిస్మస్ పురస్కరించుకుని మచిలీపట్నం 31 శరధనగర్ అంగన్వాడి కేంద్రం వద్ద గాడెల్లి జోసెఫ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాలనీలోని వృద్ధులకు మహిళలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు గాడెల్లి వసంతరావు మాట్లాడుతూ మా నాన్నగారి ఆశీస్సులతో ఈ ట్రస్ట్ స్థాపించి 12 సంవత్సరాలు కావొస్తోంది బందరు పరిధిలోని రుద్రవరం శరధనగర్. వివిధ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు దుస్తులు పంపిణీ భోజనం సదుపాయాలు. ఇంకా ఎన్నో కార్యక్రమాలు తలపెట్టి యున్నాము అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఇప్పట ఈ కార్యక్రమం చేసి ఉన్నామని మేము సంతోషిస్తున్నాము అని గాడెల్లి వసంతరావు తెలిపారు అలాగే అంగన్వాడి కేంద్రంలో గోకవరం గ్రామానికి చెందిన కే. డి. సి. సి బ్యాంక్ సెక్రటరీ ఎమ్. భాస్కర్ రావు ( స్వామి) అంగన్వాడి కేంద్రానికి స్టాండ్ ఫ్యాన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ యాట్రాపాటి నాగేశ్వరరావు. ఎమ్. భాస్కరరావు. గాడెల్లి ప్రణీత్. శ్రీమతి అలేఖ్య. కుమారి. కియారా సంజన. పాస్టర్. యెసేపు గాడెల్లి సునీల్ గుమ్మడి నందు తదితరులు పాల్గొన్నారు.



## రామాయణం జగతికి ఆదర్శం

**పత్తికొండ డిసెంబర్ 24సూర్య న్యూస్** సమస్త మానవాళిని సన్మార్గంలో నడిపించడానికి, మానవత్వపు పరిమళాలు వెదజల్లే శ్రీమద్రామాయణం ఈ జాతి ఉన్నంతవరకు ఆదర్శంగానే నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి చేసిన సంగీత భరిత ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషద్ ప్రఖండ అధ్యక్షులు వీరరాజు, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖ్ రామలింగయ్య, జి.వేంకటేశ్వర్లు, విష్ణు సహస్రనామ బృందం అధ్యక్షులు విజయలక్ష్మీ , కురువ గిడ్డయ్యతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## పులివెందుల లో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**పులివెందుల డిసెంబర్ 24 సూర్య న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రోడ్డు గుంతల పడి ప్రజలు ఇబ్బంది పడటంతో అవార్డు ప్రజలు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని స్వయంగా కాలనీవాసుల చేపట్టారు సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో స్థానికులు ఇలా చేయడం తప్పలేదు అంటున్నారు.



### బార్ అసోసియేషన్ కార్యాలయంలో...

# న్యాయవాదుల డైరీలు పంపిణీ

**గుంతకల్లు డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** జూనియర్స్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఆవరణ నందున్న గుంతకల్లు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్, ఆలూరు రామిరెడ్డి ఆయన ద్వారా పంపిన డైరీలను సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు కు గుంతకల్లు బార్ అసోసియేషన్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బివిస్ కృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, మాట్లాడుతూ... న్యాయవాదులకు అనుగుణంగా డైరీని తయారుచేసి పంపించారని, కేస్ క్యాలెండర్ డేట్లు నమోదు చేసుకోవడానికి, న్యాయవాదులకు మాత్రం ఉపయోగపడతాయని, జూనియర్ న్యాయవాదులకు చట్టాల కొత్త సెక్షన్ల గురించి పొందుపరిచారని ఈ డైరీ ఉపయోగకరంగా ఉంటుందని, ఈ డైరీ ని న్యాయవాదులకు రాష్ట్రబార్ కౌన్సిల్ మెంబర్గా ఉన్నప్పుడు నుండి ఆలూరు రామ్ రెడ్డి పంపేవారని, ఇప్పుడు కూడా కొత్త సెక్షన్లో క్రోడీకరించి తయారు చేయించి న్యాయవాదులకు పంపిణీ చేయడం మంచి పరిణామం ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్. బడే సాబ్, సి. గోపాల్ కృష్ణ, లక్ష్మీనారాయణ, ధనంజయ, పత్తికొండ నాగరాజు, ఆరిఫ్, తిమ్మప్ప, తలారి సురేష్, పెంచలపాడు చంద్రశేఖర్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




## క్రీడా విద్యార్థులకు బహుమతులు పంపిణీ

**అవనిగడ్డ డిసెంబర్ 24సూర్య న్యూస్ :** భారతీయ జీవిత బీమా సంస్థ దక్షిణ మండల నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ ఇన్సూరెన్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో స్పోర్ట్ కోచింగ్ ఫౌండేషన్ హైదరాబాద్,ఫౌండర్ శ్రీ కె.సాయి బాబా గారి సహాయ,సహకారంతో దివి సీమ ప్రాంతంలోని నాగాయలంక మండలంలోని తలగడదీవి.. జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బండికి శివరామ ప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయులు పి సుబ్బారావు గార్ల సమక్షంలో పిల్లలకు కెప్టెన్ కొఠారి కనకయ్య నాయుడు అండర్ 16 క్రికెట్ క్రికెట్ టోర్నమెంట్-2024 పేరుతో వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జీవిత బీమా సంస్థ నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ ఇన్సూరెన్స్ వర్కర్స్ దక్షిణ మండల కౌన్సిల్ మెంబర్ అద్దంకి సాంబశివరావు మాట్లాడుతూ క్రీడలు ఆటలు అనేది శారీరక శ్రమకు ఉత్తమమైన రూపం.ఇది శరీరంలోని అనేక భాగాలన ఒకేసారి వ్యాయామం చేయటం మీ మొత్తం శారీరక విధులను మెరుగుపరుస్తుంది. క్రీడల్లో పాల్గొనటం మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా మీ రోగ నిరోధక శక్తిపై కూడా అద్భుతంగా పనిచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు క్రికెట్ కిట్, బాల్స్, కెప్టెన్ కటారి కనకయ్య నాయుడు మెమెంటోలను బహూకరించడం జరిగినది.




## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ

**సి బెళగల్ డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** మండలంలోని కంపదహాల్ గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయధికారి మల్లేశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు.అలాగే ప్రకృతి వ్యవసాయంలో పెరటి తోటలు వేసుకోవాలని, వాటిని తినడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటారని, అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణయ్య,విస్తరణ అధికారి బిందు, వీహెచ్ఏ శశిదేవి,యూనిట్ ఇంచార్జ్ శేఖర్,జనీఆర్పీ పరుశరాముడు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇడుపులపాయలో వైఎస్సార్ కు జగన్ నివాళ్ళు

**వేంపల్లి డిసెంబర్ 24 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాలో పర్యటిస్తున్నారు, నాలుగు రోజుల పర్యటన భాగంగా తొలి రోజున మంగళవారం ఇడుపులపాయ చేరుకొని వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట వైయస్ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, మరియు జిల్లా నేతలు ఉన్నారు. రేపు క్రిస్మస్ సందర్భంగా పులివెందులలోని సిఎస్ఐ చర్చిలో జరగనున్న, ప్రార్థ నలో పాల్గొంటారు. 26న పులివెందుల క్యాంపు ఆఫీస్ లో ప్రజా దర్బార్ నిర్వహిస్తారు, అనంతరం 27 పులివెందులలో ఒక పెళ్లికి హాజరై బెంగళూరుకు వెళ్ళనున్నారు.



### శ్రీ చైతన్య పాఠశాల యందు

## క్రిస్మస్ శుభాకాంక్షలు

**దేవరపల్లి డిసెంబర్24 సూర్య న్యూస్** స్థానిక శ్రీ చైతన్య పాఠశాల నందు క్రిస్మస్ సంబరాలు చుక్కల్ని ఉంటాయి ఈ సందర్భంగా విద్యార్థులు దేవదూతలు వేషధారణ మరియు క్రిస్మస్ పాటలకు నృత్యాలతో ప్రజలను అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ క్రిస్మస్ అనగా క్రీస్తు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనం శాంతి సహనం ఓర్పు తల్లిదండ్రులలో గౌరవం బాగా నేర్చుకోవడం బైబిల్ ద్వారా నిజాయితీ నేర్చుకోవడం పెద్దల పట్ల గౌరవం అనేది నేర్చుకోవడం ఏజీఎం ప్రార్థసారధి విద్యార్థులకు ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



### హంసవాహిని విద్యార్థులు వృద్ధులకు

## దుప్పట్లు పంపిణీ

**తాళ్లపూడి డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** మండలంలోని తాళ్లపూడి గ్రామంలో ఉన్న హంసవాహిని ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మరొకసారి వాళ్ల దాతృత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో హంస వాహిని స్కూల్ విద్యార్థులు తాళ్లపూడి గ్రామంలో నివసిస్తున్న వృద్ధుల ఇంటింటికి వెళ్లి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ప్రతి విద్యార్థులలో ఈ విధమైన దాతృత్వం కలిగి ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరస ప్రభాకర రావు తెలిపి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా సేవా గుణం అనేది విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలని మరియు వాళ్లు ఇలాగే అనేక రకమైన సేవా కార్యక్రమాలు చేయాలని పిల్లలను ఉద్దేశించి ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 24 సూర్య న్యూస్** స్థానిక శ్రీ చైతన్య పాఠశాల లో ముందస్తు క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథిగా ఏ జి ఎం సుబ్బారెడ్డి హాజరై కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు .ఈ సందర్భంగా ఏ జి ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన సన్మార్గం లో ప్రతి ఒక్కరు పయనించాలని, అహింస మార్గం ప్రతి ఒకరిని సన్మార్గం వైపు నడిపిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో జోనల్ కోఆర్డినేటర్ తిరుమలేష్,ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు, జోనల్ ప్రిప్రైమరీ ఇంచార్జి అనిత, పూజ, భాత్యాని, నవత,తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో ఉన్నత విద్య అవకాసాలకి రుణాలు మంజూరు చేయాలి

### సైబర్ క్రైమ్ పై అవగాహనా...జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు డిసెంబర్ 24సూర్య న్యూస్:** జిల్లాలో ఉన్నత విద్య అవకాసాలను విద్యార్థులు ఉపోయగించుకునే విధంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలి శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో డిసిసి చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యా రుణాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించి అవసరమైన వారికి విద్యా రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ క్రైమ్ పై ప్రజలలో అవగాహనా కలిపించడానికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని బ్యాంకర్స్ కి సూచించారు. రవి పంట పై కొత్త రుణాలు మంజూరు చేయాలనీ తెలిపారు. వ్యవసాయ అనుసంధానమైన సంస్థలకు రుణాలు మంజూరు చేయాలనీ తెలిపారు. పేదల జీవన ప్రమాణాల మెరుగుకు బ్యాంకులు సహకారం అందించాలని సూచించారు. పంటలు నష్టపోయిన రైతులకు, కొత్త రైతులను గుర్తించి బ్యాంకులు రుణాలు అందించడానికి ముందుకు రావాలని బ్యాంకర్లను కోరారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు రుణాలపై రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, అంతర్ పంటలకు రెండు రుణాలు ఇచ్చే అవకాశాన్ని వారికి తెలియజేయాలని సూచిస్తూ, పరిశోధనకి పాటు కాఫీ, మిరియాలకు కూడా రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పశుక్రాంతి పథకం క్రింద, పాలు ఇచ్చే పశువులు, పిగ్గరి, చేపల బోటులకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఇజిపి (Prime ministers Employment Generation Scheme%) [%m+m[tm+, (%Prime Ministers Farmulisation of Micro Food Proceesig Enterprises) పథకాల కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్ పతి దీది పథకం కింద రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్లో మొదటి త్రైమాసికానికి 46 శాతం రుణాలు మంజూరు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ ఒట్ట్, ఇతర రుణాలు ఆశించిన స్థాయిలో లేనందున వాటిని తదుపరి త్రై మాసానికి విస్తృత పరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎల్డిఎం మాతునాయుడు, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ పి. నరేష్ , ఎస్బిఐ చీఫ్ మేనేజర్ టి.కిషోర్ కుమార్, ఎపిజివిబి చీఫ్ మేనేజర్, ఆర్ బి ఐ లీడ్ జిల్లా అధికారి సిహెచ్. నవీన్ కుమార్, బ్యాంక్ కంట్రోలర్స్, డిసిసి కమిటీ సభ్యులైన వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు ఎస్సిఎస్ నంద్, పి. రమేష్ కుమార్ రావు, నరసింహారావు, అప్పారావు, పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.వి. రమణా రావు,డి ఆర్డిఏ పిడి వి.మురళి, పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఎ ల ప్రాజెక్ట్ అధికారులు వారి వారి కార్యాలయాల నుండి, హైదరాబాద్ నుండి ఆర్ బి ఐ అధికారి గిరిధర్ తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.





## కాశీ రావు కుటుంబ సభ్యులను
# పరామర్శించిన ఎంపీ

**పులివెందుల డిసెంబర్24 సూర్య న్యూస్:** వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు కాశీ రావు ఈనెల 12న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కడప



పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప జెండామాను వీధి సమీపంలో ఉన్న వారి నివాసానికి వెళ్లి కాశీ రావు చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సినిమా థియేటర్ లో ఆపరేటర్ గా పని చేస్తున్న మూర్తి రావు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న విద్యుత్తు చార్జీల పెంపుపై నిరసన



**హిందూపురం డిసెంబర్ 24సూర్య న్యూస్ :** ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపు పై రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హిందూపురం నియోజకవర్గం టి. యన్ దీపిక తెలిపారు .కార్యక్రమానికి సంబంధించి హిందూపురం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీలను పెంచడం దుర్మార్గమైన దుశ్చర్య ని, ఈ కరెంట్ చార్జీల పెంపు పేదల పాలిట శాపంగా మారిందని, కూటమి ప్రభుత్వం వెంటనే చార్జీలను తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసీపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పీసా దినోత్సవ వేడుకలు

**పాడేరు డిశంబరు 24 సూర్య న్యూస్:** జాతీయ పీసా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పీసా వర్తించే గ్రామా పంచాయతీలలో పీసా దినోత్సవ వేడుకలు





నిర్వహించడం జరిగినది. అందు లో భాగంగా పాడేరు గ్రామా పంచాయతీలో శ్రీ మోదకొండమ్మ ఆలయం ఆదిటోరియంలో సర్పంచ్ శ్రీమతి కె.ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా జిల్లా కలక్టర్ శ్రీ ఎ.ఎస్.దినేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్ర మంలో కలక్టరు మాట్లాడుతూ ప్రస్తుతము ప్రభుత్వం పీసా వర్తించే గ్రామాలకు కమిటీలను తయారుచేసి వచ్చే నెల జనవరి 3 నుండి 7వరకు గ్రామసభలు ద్వారా పీసా ఎన్నికలు జరిపి వైస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ ఎన్నుకోబడునని తెలిపారు. పీసా యాక్ట్ ద్వారా ప్రత్యేకంగా ఆదివాసి గ్రామాలకు గ్రామ సభలకు ప్రత్యేక అధికారాలు సంక్రమిస్తాయని, ఈ అధికారాలను స్థానిక గిరిజనులు వారి గ్రామాభివృద్ధికి సవ్యంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరి గ్రామస్తులుచేత మత్తుపదార్థరహిత గ్రామంగా పాడేరును తీర్చిదిద్దాలని అందరిచేత ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి బి.లోవరాజు, మండల అభివృద్ధి అధికారి ఎస్.డేవిడ్ రాజు, ఇఒఆర్ డి ఆర్.వి.ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన
# పాటించాలి : ఎంపీడీవో భాగ్యలక్ష్మి




సచివాలయాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో భాగ్యలక్ష్మి

**రుద్రవరం డిసెంబర్ 24 సూర్య న్యూస్** సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పా టించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మండలంలోని కోటకొండ , ఎల్లావత్తుల చిన్న కంబలూరు గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బందికి మిస్సింగ్ సిటిజన్ సర్వే త్వరగా పూర్తి చేయాలని అలాగే ఎమ్మెస్ ఎంఈ , పిఏ సిఎస్ ఈ కేవైసీ సర్వే వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించామన్నారు. బయోమెట్రిక్ హాజరు, సచివాలయ కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్ తనిఖీ చేశారు.తనిఖీల్లో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన పెనుకొండ
# ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు టీవీ 5 మధుసూదన్

**పెనుకొండ డిసెంబర్ 24 సూర్య న్యూస్** పెనుకొండ నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్ మీడియా గౌరవాధ్యక్షులుగా ఎన్టీవీ అరుణ్ కుమార్,అధ్యక్షులుగా టీవీ 5 మధుసూదన్ ను



ఏకగ్రీవంగా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఎన్నుకున్నారు. మంగళ వారం పెనుకొండ సిఫారం వద్ద ఉన్న త్రిపుర రిసోర్స్ఆవరణంలో సమావేశమై ఏకగ్రీవంగా ఎలక్ట్రా నిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా మధుమోహన్, ఉపా ధ్యక్షులుగా హరి , చరణ్ రాయల్,కార్యదర్శిగా పాలఏకరి మురళీధర్ నాయుడు, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని ఆ కమిటీ ఏపీడబ్ల్యూజే కమిటీ సభ్యులు భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, జిల్లా నాయకులు బాబు, ఉద్దండం చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, బాలు, చంద్రమౌళి,సోమందేపల్లి రామాంజనేయులు,సురేష్, రఘు గుప్త, హరిప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెసా చట్టం పటిష్టంగా అమలుతోనే గిరిజన ప్రాంతానికి రక్షణ

## వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు

**పాడేరు డిసెంబర్ 24సూర్య న్యూస్:** హుకుంపేట మండలం లోని అండిభ పంచాయితీ కేంద్రంలో పెసా దినోత్సవ వేడుకలు,మరియు ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా హాజరైన హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ... పెసా చట్టం పూర్తి స్థాయిలో అమలు తోనే గిరిజన ప్రాంతం, రక్షణ సాధ్యమ న్నారు. ప్రతీ గిరిజనుడు, గిరిజన చట్టాలు పూర్తి స్థాయిలో తెలుసు కోవాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో నీ భూములు రోజు,రోజుకు నాన్ ట్రైబల్ గిరిజనేతరులు ఆక్రమించు



కుంటున్నారని,గిరిజనులే వారికి బినామీ లు గా తయారవుతున్నారని,50 శాతం నాన్ ట్రైబల్ జనాభా పెరిగితే..1/70 చట్టం,పెసా వంటి ప్రత్యేక గిరిజన చట్టాలు అమలు కావన్నారు.పెసా కమిటీ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షుడు, కార్యదర్శిల ద్వారా గిరిజనేతరులఆక్రమణల్లో ఉన్న భూములు, షాపులు, ఇల్లు స్వాధీనం చేసుకుని,తిరిగి గిరిజనులకు ఇవ్వవచ్చని,నీళ్లు, అటవీ, భూమి ,ఖనిజ సంపద కాపాడుకొనే వీలుకలుగుతుం దన్నారు. త్వరలో జరగ బోయే పెసా ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించి, గిరిజనులకు పెసా చట్టం ద్వారా గిరిజన ప్రాంతంలో స్వయం పాలన అధికారాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ గోపి,వైస్ సర్పంచ్ పాడి మత్స్య కొండమ్మ,వార్డ్ మెంబర్ లు రవీంద్ర పడాల్,పెసా కమిటీ ఉపాధ్యక్షులు పాడి రాజరారావు, పంచాయితీ పెద్దలు, మహిళలు ,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లార్తి గ్రామ షేక్షావలి, షాషావలీలను దర్శించుకున్న
# ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా

**హొలగుంద డిసెంబర్ 24 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో కులమతాలకు అతీతంగా వెలసిన ఎల్లార్తి షేక్షావలి షాషావలి దర్గాలను మంగళవారం





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా దర్శించుకుని స్వామివారికి తమ మొక్కు బడులను తీర్చుకున్నారు. ముం దుగా ఎల్లార్తి గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు మరియు వక్ఫ్ బోర్డు ఈవో షేక్ ఇమ్రాన్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, సిబ్బంది మరీయు ఏపీ విబి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి వాల్మీకి అర్జున్, బోయ తిమ్మప్పలు ఆయనకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎల్లార్తి హజరత్ షేక్షావలి, శాషావలీలకు ఆయన చాదర్, మరియు కొబ్బరికాయలతో దర్శించుకుని ప్రత్యేక ఫాతిహాలను చదివించారు. అలాగే దర్గా అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి ముజావర్లు, దర్గా సిబ్బంది, గ్రామస్తులు సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా...
# గోవిందా బ్రహ్మ చైతన్య స్వామి రథోత్సవం

**హిందూపురం డిసెంబర్ 24 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం కంచి సముద్రం గ్రామంలో మంగళవారం శ్రీ గొందాళి బ్రహ్మ చైతన్య స్వామి



రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి వేద పండితుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక అలంకరణ గావించి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి రథంపై అధిరోహించి కంచిసముద్రం పురివీధుల గుండా ఊరేగింపు గావించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్ర అయినారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు గొంధాలి బ్రహ్మ చైతన్య స్వామి ఆలయ కమిటీ సభ్యులు అన్నదానము గావించారు.

## సిండికేట్ వ్యాపారస్తులపై
# చర్యలు తీసుకోండి

బిజెపి నాయకులు


**డోన్ డిసెంబర్ 24సూర్య న్యూస్ :** పట్టణ ప్రజల రక్తాన్నిజలగల్లా పిలుస్తున్నా సిండికేట్ మాంసం మరియు కూరగాయల వ్యాపారస్తులులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి



నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్డే మహారాజ్ బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్మీ రామయ్య బీజేవైఎంజిల్లా నాయకులు విజయ్ కుమార్ డోన్ పట్టణ కోఆర్డినేటర్ పద్మశాలి కోడే అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ పి శ్రీనివాసులు కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణం దాదాపు లక్ష మంది ప్రజలు నివసిస్తున్నారనీ దీనిలో అత్యధికముగా పేద మధ్యతరగతి వారు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ సప్లై రేటు సూత్ర ప్రకారం ఎక్కువ వినియోగిస్తున్నారని దానివల్ల వస్తువులపై సప్లై కూడా ఎక్కువగా ఉండి మరియు ధరలు తక్కువగా ఉండాలి కానీ ఇక్కడ మాత్రం అధిక ధరలకు మాంసం, కూరగాయలు విక్రయిస్తున్నారని రైతుల నుండి తక్కువ ధరకు కొని దళారులు, వ్యాపారస్థులు సిండికెట్ గా ఏర్పడి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారనీ ముఖ్యంగా పక్కనే ఉన్న ప్యాపిలి బేతంచెర్ల వెల్దుర్తి మండలాలలోతక్కువ ధరకు మాంసం, కూరగాయలు వున్నా డోన్ పట్టణం లో ఎక్కువ ధర అమ్ముతున్నారని . కావున సిండికేట్ గా ఏర్పడి ప్రజలను అధిక ధరలతో దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోనీ ప్రజలకు అండగా నిలబడలని వారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోల వెంకటేశ్వర్లు అలాగే నంద్యాల శీను దొరపల్లె శివ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ
## నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్‌తేజ

**చిలకలూరిపేట డిసెంబర్ 24సూర్య న్యూస్ :** ఏసుక్రీస్తు లోకరక్షకుడని, ఆయన ఆశీస్సులు అందరికీ ఉండాలని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్ తేజ



తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని, ఆయన చూపిన మార్గంలో అందరం కలిసి పయనిద్దామని, సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఏసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకత్వమని తెలిపారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతో ముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వ మతాలకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు.

# చేతన ఫౌండేషన్ సహకారంతో ఆదివాసి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

## చేతన ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎస్పీ

**మహబూబాబాద్ డిసెంబర్ 24సూర్య న్యూస్:** బయ్యారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పేద ఆదివాసి మహిళలకు చేతన ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా 35 కుట్టు మిషన్లను జైనూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవన్లో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. ఆదివాసి ప్రజల అభివృద్ధికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా పోలీసులు విధులు నిర్వర్తిస్తారని , ప్రజా భద్రతతో పాటు వారి సంక్షేమం గురించి కూడా పోలీసులు పాటుపడతారని తెలియజేశారు. ఇదివరకే కుట్టు మిషన్ల ట్రైనింగ్ ను పూర్తిచేసుకుని కుట్టు మిషన్ల కోసం ఎదురుచూస్తున్న పేద మహిళలు ఎస్సై రామారావు గారిని కలిసి సమస్య విన్నవించుకోవడంతో దానిని జిల్లా పోలీసు ఉన్నతాధికారి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారి సమస్య పరిష్కారం కోసం చేతన ఫౌండేషన్ వారి సహకారంతో వారికి 35 కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా జిల్లా కలెక్టర్ తో సంప్రదించి హాస్టల్ లేదా స్కూళ్లలో విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టే విధంగా వీరికి జీవన ఉపాధి కలిగేలా చూస్తామని తెలియజేశారు. ఆదివాసి గ్రామస్తులకు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని, ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా గ్రామస్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ





గారు తెలిపారు.ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది.తల్లిదండ్రులు ఎవరు కూడా వారి పిల్లల యొక్క చదువు పట్ల అశ్రద్ధ చేయవద్దని కచ్చితంగా పాఠశాలలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందని ఎవరు కూడా అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ రెస్పాండ్ కాకూడదని ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు గారిని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ చేతన ఫౌండేషన్ ద్వారా ఇదివరకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని దానిలో భాగంగానే జిల్లా పోలీసు వారి సహకారంతో జైనూరులోని ఆదివాసి మహిళలకు ఉచితంగా 35 కుట్టుమిషన్లను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇదేవిధంగా పోలీస్ వారి సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతామని తెలియజేశారు. అనంతరం కుట్టు మిషన్లు పొందిన మహిళలు జిల్లా ఎస్పీ ని చేతన ఫౌండేషన్ సిబ్బందిని అదేవిధంగా పోలీస్ అధికారులను సన్మానించి, తమకు జీవన ఉపాధి చూపించినందుకుగాను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్, జై నూర్ సిఐ రమేష్, ఎస్సైలు రామారావు, రామన్ కుమార్, సందీప్, చేతన ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, గణేష్, నవీన్, రషీద్, చుట్టుపక్క గ్రామాల పటేళ్లు , సార్ మెడీలు, ప్రజలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఏపీ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణాల పూర్తికి కృషి

### అన్ని మౌలిక వసతులతో పాఠశాలను మంచి విద్యాసంస్థగా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్

**నెల్లూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్** ఏపీ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ



వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ తెలిపారు. మంగళవారం ఉదయం నెల్లూరు రూరల్ మండలం అక్కచెరువు పాడులోని ఏపీ మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను మైనార్టీ సంక్షేమ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన షరీఫ్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిపోయిన మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహం, ఉపాధ్యాయుల క్వార్టర్స్, విద్యార్థుల భోజనశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. భోజనం బాగుందా, పాఠాలు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. భోజనశాలలో ఆహార పదార్థాల తయారీని ప్రశ్నించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తూ గతంలో 12 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసిందన్నారు. అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఈ పాఠశాల భవనం పూర్తి కాలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రూ 15 కోట్లతో మంజూరు చేసిన ఈ గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసినట్లు చెప్పారు. త్వరలోనే పెండిరగ్‌లో ఉన్న అన్ని భవన, నిర్మాణాలను పూర్తి చేసి అన్ని వసతులతో గురుకుల పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని షరీఫ్ చెప్పారు. ప్రస్తుతం



260 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ఈ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు ఒక్కొక్క తరగతికి 80 మంది విద్యార్థులను చేర్చుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, ఆ మేరకు పూర్తిస్థాయిలో విద్యార్థులు చేరేలా అన్ని వసతులు సమకూరుస్తామన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్న షరీఫ్ అంచెలంచెలుగా ఈ పాఠశాలను ఉన్నతస్థాయి విద్యాసంస్థగా అభివృద్ధి చేస్తామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరుమాసాలే అవుతుందని, ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీని తమ ముఖ్యమంత్రి నెరవేర్చేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

**మైనార్టీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనపై దృష్టి పెట్టండి**

**వక్ఫ్‌బోర్డు భూములను స్వాధీనం చేసుకోండి : షరీఫ్**

నెల్లూరు జిల్లా పరిధిలో వున్న వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ అధికారులకు సూచించారు. నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మైనారిటీ సంక్షేమ, మైనార్టీ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యువతకు శిక్షణ ఇచ్చి పీఎంఈజీపి రుణాలను మంజూరు చేసి చిన్న చిన్న పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలన్నారు. పరిశ్రమల శాఖ జిఎంతో సమన్వయం



చేసుకుని యువతకు శిక్షణ ఇచ్చి రుణాలు మంజూరు చేయించాలని సూచించారు. అలాగే అన్యాక్రాంతమైన వక్ఫ్‌బోర్డు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలన్నారు. ఉర్దూ పాఠశాలల్లో విద్యాబోధన, వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ కుదావన్ మాట్లాడుతూ జిల్లాలో 30 మండలాల్లో 2383 ఎకరాల భూమి వక్ఫ్‌బోర్డుకు చెందినది కాగా, 520 ఎకరాలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పరిధిలో వుందని, మిగిలిన భూమి కోర్టు కేసులు, ఆక్రమణల్లో వున్నట్లు చెప్పారు. ఇటీవల కలెక్టరు ఆదేశాలతో ఉలవపాడు మండలం కె.రాజుపాలెంలో 39 ఎకరాల భూమిని స్వాధీనంచేసుకున్నామని, వలేటివారిపాలెంలో 27 ఎకరాల భూమిని కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో 79 ఉర్దూ పాఠశాలల్లో 280మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, 3500మంది విద్యార్థులు ఉర్దూ అభ్యసిస్తున్నట్లు ఉర్దూ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఖాజా మొహిద్దీన్ తెలిపారు. 3 ఉర్దూ అకాడమీలు ఉన్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శ్రీనివాసరావు, మైనార్టీ కార్పొరేషన్ ఈడి హైఫా, వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ కుదావన్, ఉర్దూ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఖాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

---

వారాలలో దేవుళ్లను గుర్తు చేసుకోవడం కాదు..

## వారి మార్గాన్ని అనుసరించాలి

**అంధకారం అంటే అజ్ఞానం, నరకం**

**దేవున్ని అనుసరిస్తే అంధకారం నుంచి బయటపడతారు**

**ఇదే సూక్తిని వేదాలు, ఖురాన్, బైబుల్ చెబుతున్నాయి**

**షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**

**నెల్లూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్







అజీజ్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా చిన్నారుల నృత్యాలు, దేవుని పాటలు, డేవిడ్ పాస్టర్ ఉపన్యాసంతో, ఊరందూరు సురేంద్రబాబు అధ్యక్షతన కార్యక్రమం సాగింది. క్రిస్మస్ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం 60 మంది పాస్టర్లకు డిన్నర్ సెట్ లను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కామెంట్స్:-** అధికారంలో ఉన్నా లేకున్నా దశాబ్ద పైకాలంగా నగరంలోని దైవజనుల సమక్షంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు జరుపుతూనే ఉన్నాను. బైబిల్, వేదాలు, ఖురాన్ ఏది చెప్పినా అది మనమంతా ఒకరి బిడ్డలమే అని చెబుతుంది. బైబిల్ ఒకరి కోసం పుట్టింది కాదు జనులందరికీ సన్మార్గాన్ని నేర్పుతుంది. బైబిల్ 22వ అధ్యాయం 37 నుంచి 39 లో పొరుగువారిని మనలానే ప్రేమించాలని ఉంది.యోహాను ఎనిమిదో అధ్యాయంలో యేసు మార్గంలో నడిచే వాడే క్రైస్తవుడు అని ఉంది.అంధకారం అంటే అజ్ఞానం, నరకం. ఏసుప్రభువు మార్గంలో నడిస్తే అంధకారం నుంచి బయటపడతారు.సూక్తిని వేదాలు, ఖురాన్ కూడా చెబుతున్నాయి. వారాలలో దేవుళ్లను గుర్తు చేసుకోవడం కాదు, సమాజం పై బాధ్యత తో వారి మార్గాన్ని అనుసరించాలి.రాజులంటే పాలించేవారు రాజులను తిట్టడం తప్ప వారి కోసం ప్రార్థన చేసిన వారే లేరు.పాలించేవారికి మంచి జ్ఞానాన్ని ప్రసాదించమని ప్రార్థించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.కార్యక్రమంలో పి ఎల్ రావు, మామిడాల మధు, పెంచలనాయుడు, సాబీర్ ఖాన్, గంగాధర్, భరత్ కుమార్, పొత్తూరి శైలజ, కొమరి విజయ, రేవతి, శ్రీదేవి, రసూల్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

---

## టిడ్కో లబ్దిదారులను బలి పశువులని చేసిన జగన్

**ప్రతి లబ్ధి దారునికి న్యాయం జరిగేలా చేస్తాం**

**మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామీ రెడ్డి**

**పులివెందుల డిసెంబర్ 24 సూర్య న్యూస్:** పులివెందుల జమ్మలమడుగు కదిరోడ్డు నందు తెదేపా ప్రభుత్వ పాలన సమయంలో 1848 మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన



వారికి టిడ్కో ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని కానీ గత ముఖ్యమంత్రి ఈ ప్రాంత ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ తో బడుగు బలహీన వర్గాల వారి పొట్ట కొట్టారని తెదేపా మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం టిడ్కో ఇండ్లు మంజూరు చేసిన ప్రదేశం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 లో తెదేపా అధికారంలోకి వచ్చిన సమయంలో బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విశాల భవనాలను నిర్మించాలని ఉద్దేశంతో టిడ్కో ద్వారా ఇండ్లు నిర్మాణ పనులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే పులివెందులలో కూడా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒప్పించి టీడ్కో ఇళ్ళ నిర్మాణాలకు పులివెందుల ప్రాంతంలో స్థలం లేకపోవడంతో అతి కష్టం మీద కదిరి రోడ్డు నందు పులివెందులకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో 2018 డిసెంబర్ నాటికి ల్యాండ్ అక్వేసన్ పూర్తి చేసి పులివెందుల మున్సిపాలిటీ అప్పజెప్పడం జరిగిందని టెండర్లు పిలవగా సింప్లెక్స్ మరియు నాగార్జున కంపెనీలు ముందుకు వచ్చాయని 1845 మందికి ఇల్లు మంజూరయ్యాయని మూడు శాతం పనులు చేపట్టి 36 లక్షలు కూడా ఖర్చు చేశాయని అయితే ప్రభుత్వం మారడంతో రాష్ట్ర వ్యాప్తంగా 20% కంటే తక్కువైన అన్నిటిట్కో ఇలా నిర్మాణాలకు సంబంధించి పనులను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పులివెందులలోని టిడ్కో ఇళ్ళ నిర్మాణాల రద్దు అయ్యాయని అన్నారు. కనీసం సొంత నియోజకవర్గంలో అయిన పూర్తి చేసి వుంటే బాగుండేదని అన్నారు. అయితే లబ్ధి దారుల నుంచి 49 లక్షలు డిపాజిట్లు సేకరించారని వాటిని వెనక్కి ఇవ్వకుండా జగనన్న కాలనీకి వాడుకొని అయి కూడా పూర్తి చేయలేక పోయాడు అని ప్రస్తుతం లబ్ధిదారులు ఉట్టికి స్వర్గానికి ఎక్కక బలి పశువులయ్యారన్నారు. కేవలం కాలనీకి తన పేరు పెట్టుకోవాలన్నా స్వార్థం కోసమే టిడ్కో ఇళ్లను రద్దు చేశాడన్నారు. తాను కడుతున్న జగనన్న కాలనీలో ప్రారంభం నుంచి ఆటంకాలు ఏర్పడ్డాయని కేవలం 14 ఎకరాలకు డబ్బు కట్టలేక ప్రారంభోత్సవాన్ని రద్దు చేసుకున్నారన్నారు. చేయలేని వాడికి ఎన్ని రోజులు ఉన్నా దండగే అని అన్నారు. త్వరలో మా ఇంచార్జ్ తో కలిసి పురపాలక సంఘ మంత్రి మరియు సీఎం దృష్టికి తీసుకెళ్లి మళ్ళీ పులివెందులలోని 1848 మంది లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పూర్తయ్యలోపు టిడ్కో ఇండ్లు పూర్తయ్యేలా చేసి లబ్ధిదారులకు అందించేలా చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో టీడీపి నాయకుల అమర్నాథ్‌రెడ్డి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

---

## పులివెందులలో క్రిస్మస్ కు ముస్తాబైన చర్చిలు

**పులివెందుల డిసెంబర్ 24 సూర్య న్యూస్:** క్రిస్మస్ పండుగ పులివెందుల పట్నంలోని పలు చర్చలు ముస్తాబయ్యాయి ముఖ్యంగా పట్నంలోని సిఎస్ఐ, చర్చి బేతాలు చర్చి,



రాక్ చర్చి ,తదిత చర్చలు విద్యుత్ దీపాలు రంగు రంగులుగా కాగితాలు చలవ పందిళ్ళతో అందంగా తీర్చిదిద్దారు, ఈ చర్చలో బుధవారం క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థన చేయనున్నారు. ఈ సందర్భంగా చర్చలు ఫాదర్లో క్రిస్మస్ పండుగ విశిష్టతను, క్రైస్తవ సోదరులకు తెలియజేయనున్నారు.

---

చారిత్రాత్మకమైన స్థలం నుండి...

## మాలల సామ్రాజ్య సింహగర్జనకు పిలుపు

**కర్నూలు డిసెంబర్ 24సూర్య న్యూస్** బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం, మాలల ఐక్యత కోసం త్వరలో కర్నూల్ లో నిర్వహించే రాయలసీమ మాలల సామ్రాజ్య



సింహగర్జనకు మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఏఐసిసి అధ్యక్షులు దామోదరం సంజీవయ్య జన్మించిన చారిత్రాత్మకమైన జన్మస్థానం పెద్దపాడు నుండి పిలుపునిస్తున్నట్టు సీనియర్ నాయకులు, దామోదరం సంజీవయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాధాకృష్ణమూర్తి తెలిపారు. కర్నూలు జిల్లా నాయకులతోపాటు రాయలసీమ 4 జిల్లాల మాల నాయకులందరినీ సమన్వయం చేసుకొని సభ ను నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిదీ అని ఉద్ఘాటించారు. కర్నూల్ లో నిర్వహించే మాలల సభకు తమ సంపూర్ణ సహకారాలు ఉంటాయని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరామ్ అన్నారు. జిల్లా మాల బందు ఆత్మీయులందరినీ 1లక్ష మందినీ ఏకం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని. సభను నిర్వీర్యం చేయాలనే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాల మహానాడు నాయకులు కేశవ మాస్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షుడు మహానంది సీనియర్ నాయకులు అశోక రత్నం, ఎమ్మిగనూరు మాలమహానాడు నాయకులు మధుబాబు, అలహరి సర్పంచ్ తిమ్మప్ప, కిసాన్ సెల్ శేఖర్ అధ్యక్షులు బిఎస్ఐ కర్నూలు జిల్లా అధ్యక్షుడు చిరంజీవి, డివిజన్ అధ్యక్షుడు బసాపురం ఎల్లప్ప నాయకులు చంద్రశేఖర్ న్యాయవాదులు బంగి సుధీర్ జాన్ బాబు, వైద్యుడు డాక్టర్ గోవర్ధన్, నాగేంద్ర, పెరికల రంగస్వామి బోయ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

---

బేడ బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్

## మంజూరు చేయాలి

**- మాల మహానాడు తాలూకా నాయకులు హెబ్బటం వన్నూరప్ప**

**హొళగుంద డిసెంబర్ 24సూర్య న్యూస్:** రాష్ట్రంలో పుట్టిన బేడ బుడగ జంగం కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని మాల మహానాడు తాలూకా నాయకులు హెబ్బటం




వన్నూరప్ప అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ముందు రాజ్యాంగబద్ధంగా ఏ కులస్తులకు చెందాల్సిన రాజ్యాంగ అధికారం వారికి అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలా కాకుండా రిజర్వేషన్లు ఉండి, వర్గీకరణ కోసం పోరాడే నాయకులు ముందు రిజర్వేషన్లు అన్ని కులాలకు ఉన్నాయా లేదా అని ఆలోచించాలని అన్నారు. అసలు కుల ధ్రువీకరణ పత్రమే లేని బేడ బుడగ జంగమలకు న్యాయం జరిగేలా పోరాటం చేయాలని అది మరచి మాలలపై విద్వేషంతో వర్గీకరణ అంశాన్ని లేవనెత్తడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇదే కాకుండా రాజ్యాంగబద్ధంగా అందరికీ అన్ని హక్కులను రాజ్యాంగాన్ని రచించి దేశానికి ప్రసాదించిన అంబేద్కర్ను అమిత్ షా అవహేళన చేసి మాట్లాడినా,మాట్లాడని నాయకులు నేడు కేవలం వర్గీకరణ కోసం పోరాటం సాగించటం చూస్తుంటే వారికి అంబేద్కర్ పై ఎంత ప్రేమ ఉందో ఇదే అర్థం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా అంబేద్కర్ను అభిమానించే నాయకులుగా సమాజానికి మంచి భావనను ప్రోత్సహించాలని అలాగే అసలు కుల ధ్రువీకరణ పత్రం లేని బేడ బుడగజంగాలకు కుల ధ్రువీకరణ పత్రం కోసం ఆందోళన చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలోమాల మహానాడు నాయకులు హెబ్బటం వన్నురప్ప, లింగంపల్లి మల్లికార్జున,మాల వీరభద్ర , మల్లికార్జున, తదితరులు తెలిపారు.

---

## చంద్రబాబుతోనే రైతన్నలకు మేలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 24 సూర్య న్యూస్ :** సీఎం చంద్రబాబు పాలనలో రైతన్నలకు మేలు



జరుగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ మర్రిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. వ్యవసాయాన్ని, రైతులను గాలికొదిలేశాడన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించాడన్నారు. అధిక విద్యుత్ ఛార్జీలు భారంతో వ్యవసాయ పెట్టుబడులు భారీగా పెరిగిపోయాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో జగన్ పాలనలో ఎందరో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. సీఎం చంద్రబాబు




అధికారంలోకి రాగానే వ్యవసాయానికి మోటార్లు బిగించే కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దుశారని మంత్రి తెలిపారు. రైతులకు మేలు కలిగేలా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్నిచేపట్టారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు ప్రాధాన్యమిస్తూ, డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశామన్నారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందులో భాగంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. కష్టపడిన వారికే అందలం గడిచిన 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వం రైతు సమస్యలపై మర్రి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అలుపెరగని



పోరాటం చేశారని మంత్రి సవిత కొనియాడారు. జిల్లాల్లో పర్యటించి రైతుల పడుతున్న కష్టాలపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. పార్టీలో కష్టపడేవారికి చంద్రబాబు, లోకేశ్ ఎప్పుడు ప్రాధాన్యం ఇస్తుంటారని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా రైతు సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన శ్రీనివాస రెడ్డికి చంద్రబాబు ప్రభుత్వం గురుతర బాధ్యతలు అప్పగించిందంటూ ఆయన మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ నాయకులు వర్ల రామయ్య, పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 25 డిసెంబర్, 2024

### సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు

## ఆవశ్యకతను గమనించండి

**నెల్లూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయాలి అంటూ ఆంధ్రప్రదేశ్లోని అధ్యయన కేంద్రాల్లో పని చేసే సిబ్బంది ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని స్థానిక సర్వోదయ కాలేజ్ నందు మీడియా సమావేశం నిర్వహించారు... ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆ తర్వాత 1992వ సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంగా పేరు మార్చడం జరిగినది... రాష్ట్ర విభజన అనంతరం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ, ఈ విద్య సంవత్సరం 2024 - 2025 ఏకంగా ఆంధ్రప్రదేశ్లో అడ్మిషన్ నిలిపివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది... గడచిన మూడు సంవత్సరములుగా ఆంధ్రప్రదేశ్లోని అభ్యాసక సహాయ కేంద్రాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం సిబ్బందికి జీతాలు కూడా నిలిపివేశారు... అనేక ఇబ్బందులు కష్టాలు పడ్డాక ఇటీవల వారి జీతాలు చాలా వరకు అందాయి.. ఇంకా కొంతమందికి కొన్ని నెలల జీతాలు రావాల్సి ఉన్నది.. ఆంధ్రప్రదేశ్లో సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు .. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ తీసుకుని ఇంకా కోర్సు పూర్తి చేయని ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సుమారు రెండు లక్షల కు పైగా ఉన్నారు... రాష్ట్రంలో ఎన్ని విశ్వవిద్యాలయాలు డిగ్రీ కాలేజీలు ఉన్నప్పటికీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైపు విద్యార్థులు మొగ్గ చూపుతున్నారు... 2023 2024 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్లోని అభ్యాసక సహాయ కేంద్రాల్లో 12,000 మంది విద్యార్థులు చేరారు.. మొత్తం అన్ని కోర్సులు కలిపి రోల్స్ లో 35,000 మంది ఆంధ్ర ప్రదేశ్ నుంచి, సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రతి సంవత్సరం వెనకబడిన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల విద్యార్థులు 89% అడ్మిషన్ తీసుకుంటున్నారు.. మొత్తం విద్యార్థుల్లో 48 నుండి 49 శాతం మహిళలు ఉన్నారు... పేదలు బడుగు వర్గాల విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్రంలో తక్షణం సార్ త్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు... కావున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సార్వత్రిక విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు.... పై కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ ఏం పిచ్చయ్య, ప్రిన్సిపల్ రజిని కుమారి, అకాడమిక్ కౌన్సిలర్ సత్యం రాజు, చెంచురామయ్య, డాక్టర్ సంగీతం, డాక్టర్ కృష్ణమూర్తి, కొప్పోలు రఘు,, రత్నయ్య, ఏపీ యువజన విద్యార్థి విభాగం స్టేట్ కన్వీనర్ కూరపాటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాహస వీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**మచిలీపట్నం డిసెంబర్ 24సూర్య న్యూస్ :** మచిలీపట్నం చరిత్రలో సాహస వీరులను పిల్లలు స్ఫూర్తిగా తీసుకోవాలని అయిన విద్యాసంస్థల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ వెలివెల




లీనారాణి పేర్కొన్నారు. వీర్ బాల్ దివాస్ వారోత్సవాలలో భాగంగా మాచవరంలోని హెూమ్ ఆప్ హెూప్ లో గత వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లీనారాణి విజేతలను అభినందించి బహుమతులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 17వ శతాబ్దంలో ఔరంగాజేబుపై గురుగోవింద్ సింగ్ కుమారులైన తాహిర్ సాహిద్ జనాపతే సింగ్ అతని సోదరుడు జోరావార్ సింగ్ లు అతి చిన్న వయసులో యుద్ధానికి వెళ్లి వీరోచిత పోరాటం చేసి డిసెంబర్ 26వ తేదీన వీర మరణం పొందినట్లు చెప్పారు. వారి వీర మరణాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా డిసెంబర్ 26వ తేదీన వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాహసాలు చేసిన చిన్నారులను గుర్తించి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. అతిపెన్న వయసులో యుద్ధం చేసి వీరమరణం చెందిన తాహిర్ సాహిద్ జనాపతే సింగ్, జోరా వార్ సింగ్ వంటి సాహస బాలలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అలాగే చరిత్రలో జరిగిన వీరగాథలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటి వ్యక్తుల పోరాటపటిమ, సాహసాలు మనలో స్ఫూర్తిని నింపుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో హెూం ఆప్ హెూప్ ఇన్చార్జి పి స్వప్న లత, చీఫ్ ఫంక్షనరీ లింగం మోజెస్, మైకేల్ నాతానియల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం రూ. 4.50 కోట్లు స్విమ్మింగ్ పూల్ రూ. 3.80 కోట్లు

### క్రీడా నిర్మాణాలను పరిశీలించిన శాప్ చైర్మన్

### శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ

**తూర్పుగోదావరి /రాజానగరం డిసెంబర్ 24 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ లోని ఖేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం రూ. 4.50 కోట్లు, స్విమ్మింగ్ పూల్ రూ. 3.80 కోట్లు పనులను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్





ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరిశీలించారు. ఆదివారం యూనివర్సిటీకి విచ్చేసిన శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే బలరామకృష్ణ కు వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు పుష్పగుచ్చా నందించి స్వాగతం పలికారు. యూనివర్సిటీ ప్రాగణంలో ఖేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించారు. తాను వస్తున్నట్లు తెలిసిన కాంట్రాక్టర్ హాజర కాకపోవడంపై శాప్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మార్చిలో చేపట్టిన నిర్మాణాలు 2023 సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సి ఉందని కానీ నేటికి పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీఠ వేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్రీడకు అధిక ప్రాధన్యతనిస్తున్నారని చెప్పారు. పాఠశాలల నుండి క్రీడలను ప్రోత్సహించేందుకు కార్యచరణలు రూపొందిస్తున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయాల్లోని క్రీడా వనరులు మరింత పటిష్టంగా ఉండాలని పెర్కొన్నారు. దీనికి భిన్నంగా గత ప్రభుత్వ వైఖరి కారణంగా విశ్వవిద్యాలయాల్లో క్రీడా వసతులు లేకుండా పోయాయని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఖేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ పనులను వేగవంతం చేసే విధంగా శాప్ ప్రతినిధులు, విశ్వవిద్యాలయ అధికారులు, ఇంజనీర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, డిప్యూటి రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి, యూనివర్సిటీ ఇంజనీర్ డా.కె.నూకరత్నం, ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, శాప్ అధికారులు, ఇంజనీర్లు, నాయకులు, పీడీ లు తదితరులు పాల్గొన్నారు.

### హంద్రీ-నీవా కాలువ మరమ్మత్తు పనులకు....

# ఒక కోటి 20 లక్షలు మంజూరు

### మంత్రి సవితమ్మ,బాలకృష్ణ చొరవ తో కాలువ పనులు...పనులు ప్రారంభించిన తేదేపా నాయకులు మంత్రి భర్త వెంకటేశ్వరరావ్

**సోమందేపల్లి డిసెంబర్ 24 సూర్య న్యూస్** ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక హంద్రీనీవా కాలువ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న విధంగా నిలిచిపోయాయి. రైతులు కష్టాలు కన్నీరు పంటలు పండగ కడగండ్లుగా మిగిలిపోయాయి. సోమందేపల్లి ఆయకట్టుకు సంబంధించి సుమారు 500 ఎకరాలు వరి, రాగి, సజ్జలు పండిస్తారు. చెరువులో, హంద్రీనీవా కాలువలో సమృద్ధిగా నీరు ఉన్న నీరు పారుతున్న అన్నదాతకుకన్నీళ్లు మిగిలాయి,మండల కేంద్రంలోని హంద్రీ-నీవా కాలువకు మరమ్మత్తులు (గండ్లు పూడుక) చేయకపోవడంతో నీరు వృధాగా పోయి సగానికి పైగా పొలాలలో నీరందక పంటలు పండక బీడు భూము లుగా మారాయి. ఈ నేపథ్యం లో హంద్రీ నీవా కాలువ మరమ్మత్తు పనులు పనులు ప్రారంభించారు సీనియర్ తేదేపా నాయకులు వెంకటేశ్వరరావ. మంగళవారం ఉదయం నక్కలగుట్ట సమీపంలోని హంద్రీ-నీవా కాలువ వద్ద హిటాచికి పూజలు చేసి,పనులు ప్రారంభించారు బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ భర్త,తేదేపా నాయకులు వెంకటేశ్వరరావ్, హిందూపురం పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్లు. గత కొద్ది రోజులుగా రైతులు తమ సమస్యను





మంత్రి సవితమ్మ,హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళగ,వెంటనే స్పందించిన మంత్రి సవితమ్మ ఎమర్జెన్సీ నిధుల క్రింద ఒక కోటి ఇరవై లక్షలు మంజూరూ చేయించారు. ఆ పనులు బుధవారం నీటి పారుదల అధికారులు, కాంట్రాక్టర్ నడుమ కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగ నాయకులు వెంకటేశ్వరరావ్ మాట్లాడుతు సోమందేపల్లి నుండి హిందుపురం వరకు,హంద్రీ-నీవా కాలువకు 8 చోట్ల గండ్లు పడ్డాయని, వాటినిగుర్తించి వెంటనే మరమ్మత్తు చేసి,కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు నీరు అందించే ప్రక్రియ మొదలుపెట్టారు.అన్నదాత కన్నీరు పెట్టకూడదని మంత్రి సవితమ్మ సంకల్పించారని15 రోజులలో గండ్లు పూడ్చడం, కాలువ మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామన్నారు. ఇందు లో భాగంగ హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శీ నీరుగంటి చంద్రా మాట్లాడు తు ప్రజలు, రైతులు, కార్మికు లు అందరి మంచే కోరే మంత్రి సవితమ్మ ఆదేశాలతో ఈ పనులు చేపట్టారని,కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగ పని చేస్తోందని,త్వరలో హంద్రీ-నీవా కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు నీరు అందిచడం జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్,ఎమ్మెల్యే బాలకృష్ణ,మంత్రి సవితమ్మ లకు రైతుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి, మద్దలేటి, పెద్దకోడిపల్లి ప్రకాష్, గణేష్, రైతులు, తేదేపా కార్యకర్తలూ పాల్గోన్నారు.

### రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్...

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం

**నెల్లూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్** కరుణామయుడు, లోక రక్షకుడు ఏసుప్రభువు జన్మించిన పర్వదినం క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో,



ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మదయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, దయ, ప్రేమ, ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని మంత్రి పిలుపునిచ్చారు. క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతీస్తుందని, రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ ఏసుప్రభు కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

### ఆలూరు నియోజకవర్గ క్రిస్టియన్ సోదరులకు

## క్రిస్మస్ శుభాకాంక్షలు

### - ఆలూరు ఎమ్మెల్యే బి. విరుపాక్షి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 24 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల క్రైస్తవ సోదరులకు,ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆలూరు తాలూకా



ఎమ్మెల్యే బి.విరుపాక్షి శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ యేసు ప్రభువు ప్రపంచానికి శాంతి దూతగా వచ్చి అందరికీ శాంతి మార్గాన్ని చూపారని అలాంటి శాంతి దూత ఏసుప్రభువు నడిచిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే క్రైస్తవ సోదరులంతా ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందివ్వాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో కుల మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉండి సమానత్వం సౌభ్రాతృత్వం తో మెలగాలని ఇందుకు తాను ఆ ఏసుప్రభువును వేడుకున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు బి. వెంకటేష్, శ్రీరాములు, లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గ్రామ సేవకునికి

## తీవ్ర గాయాలు

### 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలింపు

**రాయలసీమ కోఆర్డినేటర్ డిసెంబర్ 24 సూర్య న్యూస్** చిప్పగిరి మండలంలోని రామ దుర్గం గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు రామాంజనేయులు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే కేసు నమోదు చేసినట్లు చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ మంగళవారం రాత్రి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుంతకల్లు ఆలూరు ప్రధాన రహదారిలో చిప్పగిరికి మూడు కిలోమీటర్ల దూరంలో నిలబడి ఉన్న బులోరా వాహనాన్ని వెనుకవైపు నుండి గుంతకల్లు నుండి రామదుర్గం గ్రామానికివెళు _న్న మోటార్ సైకిల్ తో ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైనట్లు తెలిపారు. క్షతగాత్రుని 108 అంబులెన్స్ ద్వారా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రామోజీ, ఖాదర్ బాషా, పాల్గొన్నారు.

## నేటి వరకూ నిర్వహించిన 165 గ్రామ రెవెన్యూ సదస్సులు

### జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ ప్రజల నుంచి 1929 అర్జీలు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 24 సూర్య న్యూస్:** తూర్పు గోదావరి జిల్లాలో మంగళవారం వరకూ 165 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియచేసారు.రెవిన్యూ సదస్సు సందర్భంగా ప్రజల నుంచి భూ సంబంధ, రెవిన్యూ శాఖల పరంగా మ్యుటేషన్, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాలు, పట్టాదారు పాసు పుస్తకాలు తదితర సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ



తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ ప్రజల నుంచి 1929 అర్జీలు స్వీకరించడం జరిగిందనీ తెలిపారు. మంగళవారం 17 రెవిన్యూ సదస్సు లను నిర్వహించి 142 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సు లలో అర్జీలను త్వరితగతిన పరిష్కరించే క్రమంలో 440 అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు.

# టిడిపి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతోంది

### షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు

**నెల్లూరు డిసెంబర్ 24 సూర్య న్యూస్** నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అహమద్ షరీఫ్, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.మోహమ్మద్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ... టిడిపి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతోంది. టిడిపి హయాంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ద్వారా జిల్లాకు 29 కోట్ల రూపాయల సహకారం అందించాం. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రుణం మంజూరు చేయలేదు. మైనారిటీల కోసం టిడిపి ప్రభుత్వం కొత్త పథకాలను తీసుకురావడానికి కసరత్తు చేస్తుంది. వక్ఫ్ బోర్డు పాలనవర్గాన్ని నియమించుకోలేని దుస్థితిలో గత ప్రభుత్వం ఉంది.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ బాధ్యత టిడిపి ప్రభుత్వం అబ్దుల్ అజీజ్ పై ఉంచిందన్నారు.జిల్లాలోని 2600 ఎకరాలకు గాను కేవలం 600 ఎకరాలు మిగిలి ఉంది. టిడిపి హయాంలో నెల్లూరు జిల్లాలో 8 షాదీఖానాలు నిర్మించాం. బాలుర రెసిడెన్షియల్ స్కూల్ కోసం టిడిపి హయాంలో 10 నుంచి 11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే అనిల్ కుమార్ యాదవ్ కుటుంబ సభ్యుడు స్థలంపై స్టే తీసుకొని వచ్చాడు. తిరిగి వేరే స్థలంలో బాలుర రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మించాం. టిడిపి హయాంలో మాత్రమే మైనార్టీలకు మేలు





జరిగింది. టిడిపి ఇచ్చిన మూడు అసెంబ్లీ సీట్లలో మైనారిటీలు ఘన విజయం సాధించారు. వైసిపి ప్రభుత్వం ఏడు స్థానాల్లో నిలబెట్టినా ముస్లిం సామాజిక వర్గం సహకరించలేదంటే వైసీపీ ముస్లింలకు ఎంతటి అన్యాయం చేసిందో అందరూ గ్రహించాలి. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చి ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసింది. చంద్రబాబు నాయకత్వంలో రాజధాని ఏర్పాటు అవుతుందన్న నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించింది. మైనార్టీలను ప్రోత్సహించే వ్యక్తి చంద్రబాబు మాత్రమే మైనార్టీలను ఆర్థికంగా విద్య పరంగా దృఢంగా చేయాలన్న సంకల్పం కట్టుకున్న వ్యక్తి చంద్రబాబు. గత ఆరు సంవత్సరాలుగా వక్ఫ్ బోర్డు ను నిర్వీర్యం చేశారు 67 వేల



ఎకరాలకు గాను 32 వేల ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. అన్యాక్రాంతమైన భూములను చట్ట పరంగా వెనక్కి తెచ్చే ప్రయత్నం చేస్తాం. మిగిలి ఉన్న భూములకు జియో ట్యాగింగ్ చేసి సంపద సృష్టించే చర్యలు తీసుకుంటాం... వక్ఫ్ బోర్డు లో ఉండేవి వ్యక్తుల ఆస్తులు కాదు భగవంతుడి ఆస్తులు...ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, సాబీర్ ఖాన్, నన్నేసాహెబ్, రియాజ్, మైజుల్లా హుస్సేని, రసూల్, అస్లాం, సుబహాన్, సిరాజ్, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.